Published from Ananthapuramu
RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

**కావలెను**
లోకల్ RNI కలిగి అక్రిడేషన్ కు అన్ని అనుమతులతో ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు అనంతపురం జిల్లాకు బ్యూరో ఇంఛార్జి, శ్రీసత్య సాయి జిల్లాకు బ్యూరో ఇంఛార్జి, కదిరి,పుట్టపర్తి, మడకశిర, పెనుకొండ, రాప్తాడు,రాయదుర్గం, కళ్యాణ దుర్గం,ఉరవకొండ, తాడిపత్రి, సింగనమల నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.
చీఫ్ ఎడిటర్
95021 16677

అనంతపురము ANANTHAPURAMU
సంపుటి:02 | సంచిక:309 | శనివారం | ఆగష్టు 09, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల: 3 రూ
Vol.No.02 | Issue No.309 | Saturday | 09 August 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు - కళకళలాడిన ఆలయాలు


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రవ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించిన మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనేక ప్రాంతాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యానాంలో 25 లక్షల కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో వరలక్ష్మీ వ్రతం అంగరంగ వైభవంగా జరిగింది. బంగారు చీరతో విశేష అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



# పులివెందుల జడ్పీటీసీని గెలుచుకుని రండి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు అధికారంలోని కూటమి పార్టీలు, అటు వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు. ఇరు పక్షాలకు చెందిన కీలక నేతలు పులివెందులలో మకాం వేసి హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకు కీలక సూచన చేశారు.

కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని చెప్పారు. పులివెందుల అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమికి చెందిన 40 మంది నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు నేతలకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. గత టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణా జలాలు అందించి పంటలను కాపాడామని చంద్రబాబు తెలిపారు. ఇప్పుడు పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని... జగన్ కూడా చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న



పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# కూటమి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమంలో నూతన అధ్యాయం



### పాడేరులో నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
### హాజరు కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ- కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్ తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరు అవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు. ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు.

అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాజెక్టులుమారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతో పాటు ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ కోసం రూ. 2404 కోట్లు ఖర్చు చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీడీఏ చింతూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతో పాటు సీతంపేట,

మిగతా 2లో

## వైసీపీపై ఉన్న కోపాన్ని వైఎస్ఆర్ విగ్రహాల మీద చూపిస్తారా?: షర్మిల

నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించారన్న షర్మిల
వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదని స్పష్టీకరణ
కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అని విమర్శలు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై ఉన్న రాజకీయ కోపాన్ని ప్రజానాయకుడు వైఎస్ఆర్ విగ్రహాలపై చూపించడం దారుణమని ఆమె విమర్శించారు. "వైఎస్ఆర్ గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చివరి క్షణం వరకు ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి దిశానిర్దేశం చేశాయి. అలాంటి మహానేత పేరు పెట్టుకున్నంత మాత్రాన వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదు, పేటెంట్ హక్కు కాదు. తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడి విగ్రహాలను కూల్చడం ఎక్కడి దిక్కుమాలిన చర్య?" అని షర్మిల ప్రశ్నించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహం చుట్టూ వైసీపీ ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించడంపై తమకు అభ్యంతరం లేదని, కానీ అదే సాకుతో విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆమె స్పష్టం చేశారు.

మిగతా 2లో

# హోటళ్లకు మంత్రి నాదెండ్ల హెచ్చరిక.. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలే!



ఆహార నాణ్యత పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి నాదెండ్ల
విశాఖలో 51 రెస్టారెంట్లలో 44 నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు వెల్లడి
హానికర పదార్థాలతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన
ఈ అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం అధికారులకు ఆదేశాలు జారీ
బయట ఆహారం తినేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-
రాష్ట్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులలో ఆహార నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలితే కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, ఈ విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

మిగతా 2లో

## ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే... మీపై మేం దాడి చేస్తాం: ఈసీకి రాహుల్ గాంధీ వార్నింగ్

ఈసీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ఫైర్
'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరిక
లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడ్డాయని ఆరోపణ
ఒక్క బెంగళూరులోనే 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని సంచలన వ్యాఖ్యలు
ఐదు పద్ధతుల్లో ఓట్ల ఫ్రాడ్ జరిగిందని వివరించిన రాహుల్ గాంధీ
దేశవ్యాప్త ఓటర్ల జాబితా, వీడియోలు విడుదల చేయాలని డిమాండ్

న్యూఢిల్లీ: భారత రాజ్యాంగం ప్రసాదించిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే, ఎన్నికల కమిషన్ (ఈసీ)పై తాము కూడా దాడి చేస్తామని, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇది కేవలం తన గొంతు కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు.ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి అఫిడవిట్ కోరారని, కానీ తాను ఇప్పటికే లోక్‌స భ లో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు.



" రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు'. ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారు. అంటే మీరు పేదలపై దాడి చేస్తున్నారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటే. సమయం పట్టొచ్చు, కానీ మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటాం" అని రాహుల్ హెచ్చరించారు. బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని కేవలం ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై తాము దృష్టి సారించామని, అక్కడే బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మహాదేవ పురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారు. అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారు" అని ఆయన వివరించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## జాతీయ విద్యా విధానానికి స్వస్తి... ద్విభాషా విధానాన్ని ప్రకటించిన స్టాలిన్

తమిళనాడు:జాతీయ విద్యా విధానానికి తమిళనాడు సీఎం స్టాలిన్ స్వస్తి పలికారు. జాతీయ విద్యా విధానంలోని త్రిభాషా విధానానికి పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ద్విభాషా విద్యా విధానాన్ని స్టాలిన్ ప్రకటించారు. ఈ మేరకు తమిళనాడు రాష్ట్ర విద్యా విధానాన్ని స్టాలిన్ ఆవిష్కరించారు. ఈ విధానం కేంద్ర జాతీయ విద్యా విధానానికి నిర్ణయాత్మక విరామంలాంటిదని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా విధానంలో సైన్స్, ఏఐ, ఇంగ్లీష్ లకు పెద్దపీట వేశారు. 11, 12 తరగతుల మార్కుల ఆధారంగా యూజీ అడ్మిషన్లు ఉంటాయని తెలిపారు. తమిళనాడు విద్యా శాఖ మంత్రి అన్బు ల్ మహేశ్ మాట్లాడుతూ... 10వ తరగతి వరకు రాష్ట్ర బోర్డు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సహా అన్ని బోర్డులలో విద్యార్థులు తమిళం చదువుతారని చెప్పారు.

# సంపాదకీయం

## శత్రువుకు శత్రువు మిత్రుడు.. భారత్ కు చైనా తోడు



వెన్నెల్లో కత్తి కాస్తే, వెలుగును చూసే ప్రపంచం సైతం దిగ్భ్రాంతి చెందుతుంది. అంతర్జాతీయ వాణిజ్య పరంగా ఇదే స్థితి ఏర్పడుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పాలనలో మరింత కఠినంగా, నియంత్రణ కింద ప్రపంచాన్ని నడిపించాలన్న ధోరణితో వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా భారత్‌పై 50 శాతం సుంకం విధించడం భారత్‌తో పాటు ఇతర దేశాలకూ ఆందోళన కలిగించింది. అయితే ఈ తరుణంలో చైనా అనూహ్యంగా భారత్‌కు మద్దతు ప్రకటించడం అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. భారత్‌పై విధించిన అధిక సుంకాలపై చైనా తన అసహనాన్ని వ్యక్తం చేసింది.

ఢిల్లీలోని చైనా రాయబారి జు ఫీహాంగ్ దీనిపై తీవ్రంగా స్పందించారు. ఆయన ట్రంప్‌పై సూటిగా విరుచుకుపడి, ఆయనను 'బెదిరింపులకు పాల్పడే దొంగ'గా అభివర్ణించారు. "ఒక దొంగకు ఒక అంగుళం ఇవ్వాలంటే, అతడు మైలు దూరం వెళ్తాడు" అనే చైనా నానుడిని ఉటంకిస్తూ ట్రంప్ తీరును విమర్శించారు. చైనా రాయబారి ట్వీట్‌లో పేర్కొంటూ "ఇతర దేశాలను అణచివేయడానికి సుంకాలను ఆయుధంగా మార్చడం ఐక్యరాజ్యసమితి చార్టర్ ఉల్లంఘన. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) ప్రమాణాలను బలహీనపరుస్తుంది. ప్రజాస్వామ్య, అంతర్జాతీయ స్థిరతకు ఇది ముప్పుగా మారుతుంది." అని స్పష్టంగా అన్నారు. అమెరికా, భారత్ మధ్య గత కొన్ని సంవత్సరాలుగా వ్యాపార ఒప్పందాలపై చర్చలు కొనసాగుతున్నాయి. భారతదేశం కూడా అమెరికాతో వ్యాపార సంబంధాలను బలోపేతం చేయాలన్న ఆశతో, అమెరికా బృందంతో ఐదు రౌండ్ల చర్చలు జరిపింది. కానీ రష్యా నుండి చమురు కొనుగోళ్లు చేసిన భారత్ ను శిక్షించే ఉద్దేశ్యంతో ట్రంప్ ప్రభుత్వం 50 శాతం సుంకాలు విధించింది. ట్రంప్ తీరును గమనిస్తే, ఆయన నిర్ణయాలు మైత్రీపూర్వక దృక్పథం కన్నా, ఒత్తిడికి దారితీసేలా ఉన్నాయని స్పష్టమవుతుంది. వాస్తవానికి, భారత్‌తో వ్యాపార ఒప్పందంపై మొదటగా సంతకం చేయాలని అమెరికా ఆశించినప్పటికీ, దాని ప్రగతి స్తంభించడంతో ట్రంప్ దీన్ని రాజకీయ ఆయుధంగా మార్చినట్టుగా కనిపిస్తోంది.ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా- చైనా మధ్య సుంకాల యుద్ధం మొదలైంది. అమెరికా తన సుంకాలను 145 శాతానికి పెంచగా, చైనా కూడా ప్రతీకారం తీర్చుకునే విధంగా 125 శాతం సుంకాలు విధించింది.

దీనివల్ల రెండు దేశాల మధ్య వాణిజ్య పరంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇక తాజాగా ట్రంప్ వ్యాఖ్యల ప్రకారం.. "రష్యా-ఉక్రెయిన్ యుద్ధం శుక్రవారానికి ముగియకపోతే, రెండవ దఫా సుంకాలు విధిస్తాం. అదే విధంగా చైనాపైనా చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. దీనర్థం వాణిజ్యాన్ని ఆయుధంగా ఉపయోగించి, అంతర్జాతీయ సంబంధాలను ట్రంప్ తమ రాజకీయ ప్రయోజనాలకు తప్పుకుంటున్నారని స్పష్టమవుతోంది. చైనా, భారత్ మధ్య వైవాహిక సంబంధాలు చాలా క్లిష్టమైనవే. గల్వాన్ ఘటన, సరిహద్దు సమస్యలు ఇంకా పరిష్కార దశలో ఉన్నాయి. అయినప్పటికీ, ఈ తరుణంలో చైనా మద్దతు ఇవ్వడం గమనార్హం. ఇది రాజకీయ వ్యూహం కావచ్చు కానీ, వాణిజ్య రంగంలో చైనా చురుగ్గా భారత్ వెన్నంటే నిలవడం కీలకం.

భారతదేశం ఈ సమయంలో తన గౌరవాన్ని కాపాడుతూ, బలమైన మార్గసూచనలు తయారు చేయాలి. అమెరికా, చైనా మధ్య తలెత్తిన వాణిజ్య యుద్ధాన్ని అనుకూలంగా మలుచుకుని, తాను ఒక సమతుల్య శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉంది. వాణిజ్య సంబంధాలు దేశాల మధ్య మైత్రీ, స్వార్ధ, వ్యూహాల మిశ్రమం. అమెరికా తన దృక్పథాన్ని పునర్విచారించకపోతే, చైనా మద్దతుతో భారత్ కొత్త వ్యూహాన్ని అలవరచుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఈ సంక్లిష్ట సమయంలో ధైర్యంగా నిలబడి, "ఎట్టిపరిస్థితుల్లోనూ తలవంచవద్దు" అనే చైనా సందేశాన్ని మనసులో నిలుపుకోవాలి.

# కూటమి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమంలో నూతన అధ్యాయం

మొదటిపేజీ తరువాయి

పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీడీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషలిటీ ఆస్పత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే నిర్మాణాలు పూర్తై ఆస్పత్రులు అందుబాటులోకి రానున్నాయి. పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే జల్ జీవన్ మిషన్ కింద గిరిజన ప్రాంతాల్లోని 13,816 ఆవాసాలకు మంచినీటి సరఫరా కోసం రూ. 2,373 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టింది. 2026 నాటికి ఈ పనులు పూర్తి చేసి ఆదివాసీలు అందరికీ తాగునీరు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. డీఎస్సీ సహా వివిధ పోటీ పరీక్షలకు గిరిజన యువతీ యువకులు సన్నద్ధం చేసేందుకు విశాఖ, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలాగే గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చేందుకు రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. 520కి పైగారెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చటం కోసం రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. 520కి పైగా పాఠశాల భవనాల నిర్మాణం కోసం రూ.64 కోట్లను కూడా ప్రభుత్వం వ్యయం చేస్తోంది. పార్వతీపురం మన్యంలో పూర్ణపాడు-కొమరాడ మధ్య నాగావళి నదిపై రూ.10 కోట్లతో హై లెవల్ వంతెనను కూడా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు ప్రపంచ బ్రాండ్ గా మారిన అరకు కాఫీని మరింత విస్తరించేందుకు వీలుగా మన్యంలో ప్లాంటేషన్ను పెంచేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. కాఫీ పల్పింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయటంతో పాటు ప్లాంటేషన్ విస్తరణ కోసం రూ.202 కోట్లను ప్రభుత్వం వ్యయం చేయనుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా పర్యాటక ప్రాజెక్టులను చేపట్టనున్నారు. ఆదివాసీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.7557 కోట్ల రూపాయల్ని షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ కింద కూటమి ప్రభుత్వం వ్యయం చేసింది. అధికారంలోకి వస్తూనే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 4.82 లక్షల మంది గిరిజన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తోంది. అలాగే త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఇంటిపై సౌరఫలకాలను ఏర్పాటు చేసేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,77,051 మంది గిరిజనులకు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తోంది. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా 4,86,803 మంది గిరిజన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనకు 'మిషన్-2047' ను ప్రారంభించిన ప్రభుత్వం .. ఇప్పటికే 1,487 మంది రోగులను గుర్తించి నెలకు రూ.10,000 చొప్పున ఫించన్ ఇస్తోంది. మరోవైపు ప్రకృతి వ్యవసాయంక ద్వారా గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో గంజాయి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేసింది

## వైసీపీపై ఉన్న కోపాన్ని వైఎస్ఆర్ విగ్రహాల మీద చూపిస్తారా?

మొదటిపేజీ తరువాయి


"మహానేత మరణం తర్వాత నాటి ప్రభుత్వం గాంధీ సెంటర్ లో వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించింది. ఇప్పుడు ఆ విగ్రహాన్ని తొలగించడం కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం" అని ఆమె వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ విగ్ర హాలను కూల్చడం ద్వారా ప్రజాభిమానాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశం స్పష్టమవుతోందని షర్మిల విమర్శించారు. "వైసీపీకి వైఎస్ఆర్ విగ్రహాలకు సంబంధం లేదు. ఆ విగ్రహాలను కూల్చడం ద్వారా ప్రజల మనోభావాలను అవమా నపరుస్తున్నారు. తొలగించిన చోట వెంటనే రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలి. లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నాం" అని ఆమె హితవు







పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు కామాక్షి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ వరలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం



యానాంలో 25 లక్షల కరెన్సీ నోట్లతో అమ్మవారి అలంకరణ

## హోటళ్లకు మంత్రి నాదెండ్ల హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన తనిఖీలలో వెలుగు చూసిన వాస్తవాలు ఆందోళన కలిగిస్తున్నాయని మంత్రి తెలిపారు. అక్కడ తనిఖీ చేసిన 51 రెస్టారెంట్లలో ఏకంగా 44 చోట్ల ఆహార నాణ్యతా నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నట్లు అధికారులు గుర్తించారని ఆయన వివరించారు. పాడైపోయిన ఆహారాన్ని వడ్డించడం, పరిశుభ్రత పాటించకపోవడం, హానికర రంగులు వాడటం వంటి అనేక లోపాలను గుర్తించి, వాటిపై చర్యలకు అవసరమైన ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు."కొన్ని హోటళ్ల నిర్వాహకులు నాసిరకం, హానికరమైన పదా ర్థాలను వంటకాలలో కలుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. దీనివల్ల ప్రజ లు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు" అని నాదెండ్ల మనోహర్ ఆవేదన వ్యక్తం చేశా రు. ఈ అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం కూడా చర్చించిందని, నిబంధనలు పా టిం చని సంస్థలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చే సిందని ఆయన తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేస్తామని, నిబంధనలు మీ రినట్లు తేలితే ఎంతటి పెద్ద సంస్థలపై అయినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మం త్రి హెచ్చరించారు. ప్రజలు కూడా బయట ఆహారం తీసుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యతపై ఏమాత్రం అనుమానం వచ్చినా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే... మీపై మేం దాడి చేస్తాం

మొదటిపేజీ తరువాయి

ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని రాహుల్ ఆరోపించారు.

1. సుమారు 12,000 మంది నకిలీ ఓటర్లు ఐదారు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారు.
2. దాదాపు 40,000 ఓట్లను నకిలీ ఐడీలతో నమోదు చేశారు.
3. ఒకే ఇంటి చిరునామాపై వందల ఓట్లు నమోదు చేశారు. ఒక బీజేపీ నేత ఇంట్లో 40 మంది ఓటర్లు ఉన్నట్లు చూపగా, తాము వెళ్లి చూస్తే అక్కడ ఎవరూ లేరని తెలిపారు.
4. దాదాపు 4,000 మంది ఓటర్లకు ఫొటోలు లేవని, ఉన్నా అవి అస్పష్టంగా ఉన్నాయని చెప్పారు.
5. ఫారం 6 ద్వారా కొత్తగా చేర్చిన 34,000 ఓట్లలో చాలా మంది 89 నుంచి 95 ఏళ్ల మధ్య వయసు వారే ఉండటం అనుమానాలకు తావిస్తోందని అన్నారు.



ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి కానీ, బీజేపీ కోసం కాదని రాహుల్ గాంధీ హితవు పలికారు. దేశవ్యాప్త ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, పోలింగ్ వీడియో రికార్డింగ్‌లను విడుదల చేస్తే, ఈ మోసం కేవలం కర్ణాటకకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా జరిగిందని నిరూపిస్తామని ఆయన సవాల్ విసిరారు.

ఈ పోరాటంలో తాను ఒంటరి కాదని, దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఇదే ప్రశ్నను లేవనెత్తుతున్నాయని, ఈసీ వెంటనే డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు.

## కొత్త ఐటీ పన్ను బిల్లుపై కేంద్రం ఎందుకు వెనక్కి తగ్గింది?

న్యూఢిల్లీ:ఆరు దశాబ్దాల పాత ఆదాయపు పన్ను చట్టం 1961కి బదులుగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ని తాజాగా వెనక్కి తీసుకుంది. ఈ నిర్ణయం పార్లమెంట్‌లో అధికారికంగా ప్రకటించారు. అయితే ఈ బిల్లును మరింత మెరుగ్గా, అప్‌డేట్ చేసి ఆగస్టు 11న మళ్ళీ లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.ఈ ఏడాది ఫిబ్రవరి 13న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఈ కొత్త బిల్లుపై విపక్షాలు పలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. దీంతో ప్రభుత్వం ఈ బిల్లును అధ్యయనం చేసి, అవసరమైన మార్పులు సూచించేందుకు ఒక సెలెక్ట్ కమిటీకి పంపింది. ఈ కమిటీ జులై 21న తన నివేదికను సమర్పించింది. ఆ నివేదికలో 285 ప్రతిపాదనలు, దాదాపు 4500 పేజీల సమాచారం ఉన్నాయి. ఈ భారీ నివేదిక ఆధారంగా పాత బిల్లును ఉపసంహరించుకుని, సెలెక్ట్ కమిటీ సూచనలన్నింటినీ కలుపుకుని అప్‌డేటెడ్ వెర్షన్‌ను సిద్ధం చేయడమే సరైన




నిర్ణయమని కేంద్రం భావించింది.సెలెక్ట్ కమిటీ చేసిన కొన్ని కీలక సిఫార్సులు ఇవి.. ఇంటి అద్దెలపై పన్ను చెల్లించే వారికి కొన్ని మినహాయింపులు ఇవ్వాలని సూచించింది. ప్రస్తుతం సొంత ఇంటికి మాత్రమే వర్తించే గృహ రుణ వడ్డీపై పన్ను మినహాయింపును, అద్దెకు ఇచ్చే ఇళ్లకూ వర్తించేలా చేయాలని సిఫార్సు చేసింది. రీఫండ్ ప్రక్రియ వేగవంతం చేయాలని.. TDS (TDS), TCS (TCS) రీఫండ్ ప్రక్రియను వేగవంతం చేసి పన్ను చెల్లింపుదారులకు మరింత సులభతరం చేయాలని సూచించింది.ఆగస్టు 11న ప్రవేశపెట్టబోయే కొత్త బిల్లు పాత బిల్లులోని ప్రధాన లక్షణాలను కొనసాగిస్తుంది. అయితే, ఇందులో సెలెక్ట్ కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు అన్నీ పొందుపరుస్తారు. ఈ బిల్లు పన్ను చెల్లింపుదారులకు మరింత స్పష్టత, సౌలభ్యం కల్పించేలా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త చట్టం సాంకేతికతను ఉపయోగించుకుని, పన్నుల విధానాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుస్తుందని ఆశిస్తున్నారు.1961లో రూపొందించిన పాత చట్టానికి గత ఆరు దశాబ్దాల్లో దాదాపు 66 బడ్జెట్‌లలో అనేక సవరణలు జరిగాయి. దీనివల్ల చట్టం చాలా విస్తృతంగా, సంక్లిష్టంగా మారింది. ఇది పన్ను చెల్లింపుదారులకు మరింత భారంగా మారింది. ఈ సమస్యను పరిష్కరించడానికే కేంద్రం ఒక కొత్త, సరళమైన చట్టాన్ని తీసుకురావాలని సంకల్పించింది. ఈ కొత్త చట్టంలో పాత చట్టంలోని 819 సెక్షన్లకు బదులుగా కేవలం 536 సెక్షన్లు మాత్రమే ఉంటాయి. పాత చట్టానికి బదులుగా కొత్త, సరళమైన చట్టాన్ని తీసుకురావాలన్న కేంద్రం నిర్ణయం స్వాగతించదగినది. ఇది పన్నుల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుంది. ఆగస్టు 11న రాబోయే కొత్త బిల్లు ఎలాంటి మార్పులతో ఉంటుందో, అది ప్రజలకు ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటుందో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఆత్మీయ అనురాగాలకు చిహ్నాం రాఖీ పండుగ
## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి రాఖీలు కట్టిన బ్రహ్మకుమారిలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



రక్షాబంధన్ వేడుక పురస్కరించుకొని శివాజీ పాలెం క్యాంప్ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కి బ్రహ్మకుమారి ప్రతినిధులు కుమారి శశికళ ఆధ్వర్యంలో రాఖీ కట్టారు. బ్రహ్మకుమారి సంస్థ ప్రధాన కార్యాలయం మౌంట్ అబూలో అక్టోబర్ లో జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీ ఆహ్వానించారు . ఆత్మీయ అనురాగాలకు చిహ్నాం రాఖీ పండుగని సోదరీసోదరీమణుల మధ్య అనురాగ సంబంధం మెరుగుపడే విధంగా ఉంటుందని ఎమ్మెల్యే వంశీ తెలిపారు.

## కేజీహెచ్ లో కార్డియాలజీ విభాగంను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీవంశీకృష్ణ శ్రీనివాస్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



కేజీహెచ్ ఆసుపత్రి లో ఈరోజు కార్డియాలజీ విభాగంను వైద్యులతో కలిసి సందర్శించడం జరిగిందిగత కొద్దిరోజులుగా కార్డియాలజీ విభాగంలో గుండె ఆపరేషన్లు జరగడం లేదని, కార్డియో విభాగాన్ని మూసి వేశారని విష ప్రచారం చేస్తున్నారు. కేజీహెచ్ లో ఎక్కడా గుండె ఆపరేషన్ ఆపలేదు, విభాగాన్ని మూయలేదుశస్త్ర చికిత్సకు ఉపయోగించే యంత్రము టెక్నికల్ ప్రాబ్లం వచ్చి పనిచేయడం లేదుఉత్తరాంధ్ర జిల్లాలు కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాల నుండి ఎంతోమంది పేద ప్రజలు కేజీఎచ్ కి వైద్యానికి వస్తున్నారుప్రతిపక్షాలు ప్రతి చిన్న విషయాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారుగత ప్రభుత్వ పాలనలో కొత్త మిషన్ ఏర్పాటు చేసి ఉంటే ఇటువంటి ఇబ్బంది ఇప్పుడు వచ్చేది కాదుగత ప్రభుత్వంలో మూడు కోట్లు డబ్బులు లేక మిషన్ వదిలేసి,మమ్మల్నీ విమర్శించడమే పనిగా పెట్టుకున్నారుశనివారం కొత్త మిషన్ అందుబాటులోకి రానుందిగత ప్రభుత్వం చేయలేని పని మేము చేసి చూపిస్తాముమరొక 25సంవత్సరాలు మిషను పనిచేయలేదనే ఇబ్బంది ఉండదుప్రతిపక్షాలు చౌకబారు మాటలు పక్కన పెట్టాలిప్రజలు ఇప్పటికే గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు, మళ్లీ ఇటువంటి పనులు చేస్తే ఉన్న 11 సీట్లు కూడా పోతాయికార్యక్రమంలో కేజీహెచ్ హాస్పిటల్ డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ రాధాకృష్ణ, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ శ్రీహరి, స్థానిక కార్పొరేటర్, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, పాల్గొన్నారు.

## 19న విశాఖ మ్యూజియంలో ఫోటో జర్నలిస్టుల ఎగ్జిబిషన్
### - పోస్టర్ ను ఆవిష్కరించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 19, 20 తేదీలలో నిర్వహించే ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆవిష్కరించారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు వై. రామకృష్ణ, కార్యదర్శి ఎండి. నవాజ్, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శీను బాబు లతో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ మ్యూజియం లో రెండు రోజులు పాటు ఆగస్టు 19 ,20 వ తేదీలలో ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం 19వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని అసోసియేషన్ సభ్యులు కమిషనర్ కు తెలిపి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఫోటోగ్రాఫర్లు కోరారు .ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 19వ తేదీన విశాఖ మ్యూజియంలో ప్రదర్శించే ఫోటో ఎగ్జిబిషన్ కు సందర్శకులు, విద్యార్థులు పాల్గొంటున్నందున అందుకు తగిన విధంగా విశాఖ పూర్వపు ఫోటోలు, సందేశాత్మకంగా, ఆకర్షనీయంగా, వాస్తవానికి దగ్గరగా ఉన్నటువంటివి, సృజనాత్మకత కనిపించేటటువంటివి, పలు అవార్డు లను ఫోటోలను ప్రదర్శించాలని ఫోటోగ్రాఫర్లకు కమిషనర్ సూచించారు.

## అంబికా అన్నా.. మీరు కలకాలం బాగుండాలి
### అనంత ఎంపీ అంబికాకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి రాఖీ శుభాకాంక్షలు

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



శనివారం జరుపుకోనున్న రాఖీ పండుగను పురస్కరించుకుని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పార్లమెంట్ లో శుక్రవారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. "అన్నా.. మీరు కలకాలం బాగుండాలని"ఆకాంక్షిస్తూ.. తమ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటారు. ఈ సందర్భంగా సోదర సోదరీమణుల బంధం ఎంత విలువైనదో గుర్తు చేశారు. భారతీయ సంస్కృతిలో ఉన్న బంధాలు, ఆచారాలు రాజకీయ వేదికలకూ చక్కగా ప్రాధాన్యం కలిగిస్తున్నాయన్న విషయం మరోసారి తేటతెల్లమైంది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, అమడగూరు



మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ అధికారి చంద్రనాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కదిరి పట్టణంలోని కుటాగుళ్లలో సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ పనులు ఉండటం వల్ల, మండలంలోని సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.ఈ విషయాన్ని వినియోగదారులు, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో ఇంట్లో పూజ మందిరంలోవరలక్ష్మీ వ్రతాలు ఆశ్రయించిన కుటుంబ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం లొ ఏ ఇంట్లో చూసినా అంగరంగ వైభవంగా శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవి పూజలు భక్తిశ్రద్ధలతో మహిళలు కుటుంబ సభ్యులు మామిడి తోరణాలు కట్టి పూల అలంకరణతో ఉదయం నుంచి మహిళలు లక్ష్మీదేవినీఆరాధ్య దైవంగా పూజిస్తూ నైవేద్యాలు సమర్పిస్తూ ఇష్టమైన కోర్కెలు కోరు కుంటారు పిల్ల పాపాలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలుగా కుటుంబ సభ్యులందరూ ఉండాలని అమ్మవారి దీవెనలు ఎప్పుడు మాకు కలగాలని వేడుకుంటూ మహిళలు చేతులకి కంకణం కట్టుకొని అమ్మవారికి పెట్టిన రూపుని భార్య భర్తతో మెడలోని తాళి కట్టినట్టు భర్తతో కట్టించుకుంటారు. శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి నీ ప్రతిరూపంగా కుటుంబ సభ్యులు వేడుకుంటారు.

## సమస్యల రహితంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా.ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి, తిరుపతి రూరల్



ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తునట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే. ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు....చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి సోమవారం నిర్వహించి ప్రజా వేదిక అధికారులు చేపట్టే సమస్యల పరిష్కార వేదికకు అనుగుణంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకులు అనుసరించిన దుర్మాగపు విధానాలతో పల్లెలలో ప్రశాంతత లేకుండా సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పారు.నాటి విధ్వంసక పాలన దుష్ఫలితం నేటికీ కూడా ప్రజలను వెంటాడుతున్నదని వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో మంచి ప్రభుత్వం మంచి పాలన ప్రజలకు అందించాలనే యువ నాయకుడు ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గారి పట్టుదలతో ప్రజలు పడుతున్న కష్టాల నుంచి బయట పడాలని ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు .అధినాయకత్వం ఆదేశాలతో అనుక్షణం ప్రజా సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి తాను అంకితభావంతో పని చేస్తున్నానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎక్కడ కూడా రాజకీయ కక్షలకు వర్గ విభేదాలకు ప్రాంతాల తారతన్యానికి తావు లేదన్నారు. అధికారులందరూ ప్రజలు అందించిన వినతి పత్రాలను శాఖల వారీగా పరిశీలించి పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశిస్తున్నట్లు చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంను సమస్యల రహిత తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా ప్రజల నుండి అర్జునులు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి,తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 23 లక్షల 17వేల 298 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే. తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే . కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ ఎండీని కలిసిన అనంతపురం ఎంపీ అంబికా

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

అనంతపురము పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం న్యూఢిల్లీలో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ (ఎన్ హెచ్ బి) మేనేజింగ్ డైరెక్టర్ ప్రియారంజన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సమగ్ర ఉద్యాన వన అభివృద్ధి మిషన్ (ఎంఐడిహెచ్) కింద అనంతపురం జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించి, వీటిని వేగవంతం చేయాలని కోరారు.ఈ చర్చలో భాగంగా గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన నిధులను సక్రమంగా వినియోగించక పోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం రూ.505 కోట్లలో సుమారు రూ.300 కోట్లు విడుదల చేయని విషయాన్ని అధికారులు వెల్లడించారు. దీనిపై ఎంపీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కుప్పంలో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సి ఓ ఈ)ను అనుసరించి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు, అరకు ప్రాంతాల్లో కొత్తగా సి ఓ ఈలు ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం ఇచ్చారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో అరటి, బొప్పాయి, చీనీ,



దానిమ్మ, జామ, సపోటా, టమాటో వంటి ఉద్యానవన పంటల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని ఎంపీ అధికారులను కోరారు.
అంతేకాకుండా, రైతులకు అవసరమైన కోల్డ్ స్టోరేజీలు, పోస్ట్ హార్వెస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటి పెండింగ్ ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, తద్వారా రైతులకు మార్కెట్ లింకేజీలు, విలువ జోడింపు అవకాశాలు కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.రైతుల అభ్యున్నతి, ఉద్యాన వన రంగ అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిబద్ధతతో ఉండాలని, అనంతపురం జిల్లా ఉద్యానవన రంగంలో ముందంజ వేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ స్పష్టంచేశారు.

## భవననిర్మాణ కార్మిక సంఘం 2వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి, సిఐటియు.

### సంక్షేమ పథకాల సాధనకై పోరాటాలకు సిద్ధపడమని కార్మికులకు పిలుపు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభలు సెప్టెంబర్ 31, అక్టోబర్ 1 తేదీలలో జగ్గంపేటలో జరుగుతున్నాయని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుభంద జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు.
ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్క రాజ్ కుమార్ మాట్లాడుతూ,2021లో అప్పటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 1214 మేమో ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ ఉత్తర్యులు జరిచేసిందన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న పవన్ కళ్యాణ్, చంద్రబాబు జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కార్మికుల పోరాటాల్లో పాల్గొని అధికారంలోకి రాగానే అన్ని తిరిగి ప్రారంభిస్తానని మేనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తికావొస్తున్నా నేటికి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలుచేయకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. పైగా కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ ఖజానా నుండి ఒక్క రూపాయి ఖర్చు లేకపోయినా, కార్మికులు దాచుకున్న సొమ్ము 3వేల కోట్లు బోర్డులో మూలుగుతున్నా కూటమి ప్రభుత్వం



గాని నాయకులు గాని స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సహనాన్ని పరీక్షించే కాలం ముగిసిపోయిందని, ఇక పోరాటాలకు కార్మికులను సిద్ధం చేయడం కోసమే ఈ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని, పెద్ద మెస్త్రీలు, కార్మికుల శ్రేయస్సుకోరే పెద్దలు ఆర్థిక, హార్దిక సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బోరా సత్తిబాబు, కొల్లి సత్తిబాబు,వానపల్లి శివ, ఆకుల సత్యన్నారాయణ, మెడిశెట్టి వెంకట రమణ, రాము, కుంచె చిన్న,కండి బాబి,కెంగం బుజ్జి,చంద్రమళ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు
### రికార్డు లేని 20 వాహనాలు స్వాధీనం
### 20 లీటర్ల సారాతో మహిళ అరెస్టు

ప్రజా భూమి ప్రతినిధి రావులపాలెం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని రాజవరం, పేరవరం గ్రామాల్లో పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణారావు ఆదేశాల మేరకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్. విద్యాసాగర్ సుమారు 25 మంది సిబ్బందితో ఈ తనిఖీలు చేపట్టారు.
తనిఖీల్లో రికార్డు లేని 20 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సరైన పత్రాలు చూపిస్తే వాహనాలను తిరిగి ఇస్తామని, లేకపోతే వాటిని బ్రేక్ ఇన్స్పెక్టర్‌కు అప్పగిస్తామని సీఐ విద్యాసాగర్ స్పష్టం చేశారు.అలాగే రాజవరం గ్రామంలో ఓ మహిళ వద్ద 20 లీటర్ల సారా, 400 లీటర్ల బెల్లపూట ఉన్నట్లు గుర్తించి, ఆమెను అరెస్ట్ చేశారు. సారా తయారీలో ఉపయోగించిన డ్రమ్ములు, గ్యాస్ స్టౌవ్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు. మారుమూల గ్రామాల్లో సారాయి, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు నివారించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు తరచుగా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ఈ చర్యల్లో ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు ఎస్సైలు రాము, సురేంద్ర, నరేష్‌తో పాటు ఎఎస్సైలు, హెచ్‌సిలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



ప్రజాభూమి



# రెడ్డు బుక్ రాజ్యాంగానికి భూస్థాపితం చేయాలి !

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత!



ప్రజా భూమి, కామవరపుకోట

రెడ్బుక్ రాజ్యాంగాన్ని భూస్థాపితం చేయాలని, ఈ రాష్ట్రాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాపాడాలంటూ వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.కామవరపుకోట మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం లో బిసి లపై దాడులు చేస్తూ అప్రజాస్వామికంగా కూటమి పెద్దలు ప్రవర్తించడం ప్రజా స్వామ్య వ్యవస్థ కి గొడ్డలి పెట్టు వంటిది అన్నారు.. అలాగే సందర్భంగా జిల్లా వైసీపీ వైద్య విభాగం అధ్యక్షులుడా కె రామకృష్ణ అవధానులు మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రజాస్వామ్యం అపహాస్యం చేయబడుతుంది అని, కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ పైశాచిక రాజకియం చేస్తుంది అని, శాంతి యూతంగా జరగవాల్సిన . వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు మాట్లాడుతూ మ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడి గారహినీయం అన్నారు.... డా తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ను రద్దు చేసి రాష్ట్ర పతి పాలన విధించాల్ని డిమాండ్ చేశారు, మాజీ సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ పోలీసులు కూడా తెదేపా కార్యకర్తలు లాగ ప్రవర్తించడం చాలా దారుణం అన్నారుఅనంతరం నాయుకులు అందరు కలసి డా బి ఆర్ అంబెద్కర్ కి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఎంపిటిసి 4 ప్రశాంత్,కో అప్షన్ కరీముల్లా సొసైటీ మాజీ అధ్యక్షులు గుర్రాల రవికుమార్, కామవరపు కోట 9 వార్డు సభ్యులు ఘంటా భాస్కర్ రావు , చింతలపూడి నియోజకవర్గం సాంస్కృతిక విభాగ అధ్యక్షులు చిలుకూరి సుబ్బారావు గారు, చింతలపూడి నియోజకవర్గం ప్రచారం కమిటీ అధ్యక్షులు మేరుగు బాబురావు,కామవరపుకోట టౌన్ అధ్యక్షులు నానాది సాగర్,మేడంకి చిన్నా,చిట్టి బొమ్మ గంగాధర్ రావు , తుమ్మల సీతారామ్మయ్య , ఉప్పలపాటి శ్రీనివాస్ రావు , ఉప్పలపాటి మోహన్ రావు , మిడతా మారయ్య ,కొమ్మిన నరేష్ మద్ది రామయ్య , బి మోహన్ , సిద్ది రాజు, మానుకొండ దేవరాజు, అచీయ్యా, కిరణ్, జోడాల గిరి,సుబ్రహ్మణ్యం యాదవ్, చిన్నా, సుబ్బు, కె యేసుపాదం, గుమ్మడి శ్రీను, పాల్గొన్నారు.

# సందు గొందుల్లో ఉన్న బెల్ట్ షాపులను రద్దు చేస్తారా లేదా?

## బాబు సూపర్ సిక్స్ ఎక్కడ?ఐద్వా ఆధ్వర్యంలో కార్యచరణ ప్రణాళిక




ప్రజా భూమి, జీలుగుమిల్లి

సందు గొందులలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మనుషులు ప్రాణాలు తీస్తున్నారు ఇది సమంజసమా ఐద్వా అధ్యక్షురాలు తెల్లం లక్ష్మి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.స్థానిక సుందరయ్య కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల సమావేశం తెల్లం లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఇందులో సంఘం జిల్లా కార్యదర్శి ఏ.శ్యామలరాణి మాట్లాడుతూ మహిళల సమస్యలపై నిరంతరం ఐద్వా పనిచేస్తుందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని సంవత్సరానికి మూడు గ్యాస్ బండ్లలో ఎక్కువమంది, మహిళలకు రెండవ బండ అందలేదన్నారు. మహిళకు ఉపాధి పని డబ్బులు నేటికీ అందలేదని రోజురోజుకి పెరుగుతున్న నిత్యవసర ధరలు వలన అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.అనేక బెల్ట్ షాపుల వలన మహిళలు ఇబ్బందులు పడుతున్నారని వీటిని వెంటనే తొలగించాలని లేనిపక్షంలో మహిళలు పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని తెలియజేశారు. మండలకార్యదర్శి ఎన్.నిర్మల మాట్లాడుతూ 20న జరగబోయే మండల మహాసభలో మహిళలందరూ పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ఆమే పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఎస్.పార్వతి,కే.సరోజిని,లక్ష్మీ, జయమ్మ తదితరులు పాల్గొని మాట్లాడారు

# చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మలా సునీతమ్మ

- కడపలో ఏ ఎన్నికలు వచ్చినా సునీతమ్మతో దుష్ప్రచారం
- వివేకా హంతకులకు కొమ్ముకాస్తున్నది చంద్రబాబు కాదా?
- చంద్రబాబు రాజకీయ ప్రయోజనాల కోసం సునీతమ్మ పనిచేస్తోంది
- సునీతమ్మ వైఖరికి వివేకా ఆత్మ క్షోభిస్తుంది
- చంద్రబాబు హయాంలోనే వివేకా హత్య
- దస్తగిరికి చంద్రబాబుకు న్యాయవాది ఒక్కరే
- నేడు సీబీఐ దర్యాప్తును పూర్తి చేసిన తరుణంలో హంగామా ఎందుకు?

: మాజీ మంత్రి మేరుగు నాగార్జున

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

సీఎం చంద్రబాబు చేతుల్లో రాజకీయ కీలుబొమ్మలా వైయస్ వివేకా కుమార్తె సునీతమ్మ మారిపోయారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎప్పుడు కడప జిల్లాలో ఏ ఎన్నిక జరుగుతున్నా సునీతమ్మను చంద్రబాబు తన రాజకీయ ప్రయోజనాల కోసం రంగంలోకి తీసుకువస్తుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా పులివెందుల నియోజకవర్గంలో జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీకి ఓటమి తప్పదని గ్రహించడంతో సునీతమ్మను తీసుకువచ్చి వైయస్ఆర్‌సీపీపై బురదచల్లించే వ్యూహాన్ని చంద్రబాబు అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వివేకా హత్య కేసులో హంతకుడు దస్తగిరికి, చంద్రబాబుకు న్యాయవాది ఒక్కరేననే విషయం తెలిసి కూడా ఈ కుట్రను ఆమె గ్రహించలేకపోతోందా? వైయస్ అవినాష్‌రెడ్డిని రాజకీయంగా, వ్యక్తిత్వపరంగా నాశనం చేయాలనే లక్ష్యంతోనే ఇలా చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇంకా ఆయనేమన్నారంటే...ఆనాడు ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచిన నాటి నుంచి చంద్రబాబు తప్పుడు పద్దతుల్లోనే రాజకీయాలు చేసుకుంటూ వస్తున్నాడు. కడప జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వివేకానందరెడ్డి కుమార్తె సునీతమ్మ, ఆమె భర్తను రంగంలోకి దింపి, వైయస్ఆర్‌సీపీపై తప్పుడు ప్రచారం చేయించడం చంద్రబాబుకు అలవాటుగా మారింది. తాజాగా జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల ఉప ఎన్నికల సందర్భంలోనూ ఒకవైపు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై చంద్రబాబు ప్రోత్సాహంతోనే టీడీపీ గూండాలు భౌతిక దాడులకు దిగి, భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారు. పోలీసులు ఈ దాడులపై ఏకపక్షంగా వ్యవహరిస్తూ అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారు. మరోవైపు వివేకానందరెడ్డి కుమార్తె సునీత దంపతులను మరసారి రంగంలోకి దింపి రాజకీయంగా ప్రయోజనం పొందేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు.

- వివేకా హంతకులకు టీడీపీ అండదండలు

వివేకాను హత్య చేసిన హంతకులకు తెలుగుదేశం చేదోడువాదోడుగా ఉండటం, వారి రాజకీయ ప్రయోజనాల కోసం సునీతమ్మను పావుగా వాడుకుంటున్న వైనంను చూసి వివేకా ఆత్మ క్షోభించదా? చంద్రబాబు చేతుల్లో ఆమె రాజకీయ కీలుబొమ్మలా మారిపోయారు. వివేకా హత్యను రాజకీయం చేసి, గత రెండు ఎన్నికల్లోనూ చంద్రబాబు లబ్ధి పొందేందుకు ఎలాంటి దిగజారుడుతనంతో వ్యవహరించాడో అందరికీ తెలుసు. వివిధ వ్యవస్థల్లో ఉన్న తన మనుషులను వాడుకుని వివేకా హత్య కేసును పక్కదోవ పట్టించేందుకు, ఈ ఘటనపై ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు చంద్రబాబు చేయని పని అంటూ లేదు. అమాయకులను, నిర్ధోషులను కూడా జైలులో పెట్టించి రాక్షసానందం పొందాడు. వివేకాను తానే హతమార్చాను అంటూ దస్తగిరి మీడియా ముఖంగా లైవ్ ప్రసారాల్లో అంగీకరిస్తే, అటువంటి వ్యక్తిని చంద్రబాబు అప్రూవర్‌గా మార్చాడు. తన తండ్రి హంతకులు కటకటాల వెనక ఉండకుండా నేరుగా సమాజంలో స్వేచ్ఛగా తిరుగుతుంటే, వారికి అండదండలు అందిస్తున్నది చంద్రబాబు కాదా? దస్తగిరి బెయిల్ సందర్భంలో సునీతమ్మ కనీసం అభ్యంతరం కూడా చెప్పలేదు. ఇప్పుడు జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలోనూ ఆమెను చంద్రబాబు రంగంలోకి తీసుకువచ్చారు. వివేకా హత్యపై విష ప్రచారం చేస్తూ వైయస్ఆర్‌సీపీ పై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు.

- ఎవరి ప్రయోజనాల కోసం సునీతమ్మ పనిచేస్తున్నారు?

వివేకా హత్య ఎవరి హయాంలో జరిగింది. ఆనాడు అధికారంలో ఉంది ఎవరు? చివరికి ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తే, దానిని కూడా ప్రభావితం చేసేందుకు చంద్రబాబు తెగబడ్డారు. పాపం పుణ్యం తెలియని అవినాష్‌రెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా నాశనం చేయాలనే దుగ్ధతో వ్యవహరించిన తీరు ప్రజలకు తెలియదా? కుట్రలు, కుతంత్రాలు, దారుణమైన నిందలు మోపినా మొక్కవోని దీక్షతో దేవుడే చూసుకుంటారని అవినాష్‌రెడ్డి కుటుంబం అన్నింటినీ ఓర్చుకుంది. ఉన్నత చదువులు పూర్తి చేసుకుని, వైయస్ జగన్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చిన అవినాష్‌రెడ్డిని దెబ్బతీయాలన్నదే వారి లక్ష్యం. ఎన్నికలు రాగానే హటాత్తుగా ప్రత్యక్షమవ్వడం, వైయస్ఆర్‌సీపీ, అవినాష్‌రెడ్డిలపై నిందలు వేయడం, వెళ్ళిపోవడం చేస్తున్నారు. ఇదేం పద్దతని సునీతమ్మను అడుగుతున్నాం. సీబీఐ తన దర్యాప్తు పూర్తి చేశామని సుప్రీంకోర్ట్‌లో చెప్పింది.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 9, శనివారం న కే.ఆర్.పురం ఐటీడీఏ పరిధిలో నిర్వహించనున్న "ఆదివాసి పండుగ"ను విజయవంతం చేయాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:"గిరిజనుల జీవనశైలి, వారి సంస్కృతి, ఆచారాలను ప్రతిబింబించే ఈ పండుగను అత్యంత భవ్యంగా నిర్వహించాలని కోరుతున్నాం. ఇది ఆదివాసీ హక్కులను గుర్తుచేసే గొప్ప వేదిక. నియోజకవర్గంలోని ప్రతి గిరిజన కుటుంబం నుండి కనీసం ఒకరు కార్యక్రమానికి హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలి. రవాణా, భద్రత, తాగునీరు, శౌచాలయాలు, వైద్యం వంటి మౌలిక వసతులు అన్ని సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను సూచించాను" అని తెలిపారు. కార్యక్రమానికి మంత్రి, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నేతలు, అధికారులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్క శాఖ సమన్వయంతో పనిచేయాలని, వేడుకలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాక, గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకంగా స్కాలర్‌షిప్లు, హాస్టళ్లు, ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. ఆదివాసీల అభివృద్ధే మనకు ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు.

# భక్తి శ్రద్ధలతో విఆర్ పురంలో వరలక్ష్మి వ్రతం పూజలు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం, వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది, వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు, అట్టి వరలక్ష్మి దేవి వ్రతంని మండల ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మండల ప్రజలు ఉదయాన్నే లేచి తలస్నానం చేసి, ఇంటిని శుభ్రం చేసుకోనీ, ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. ఈ మండపం పైన బియ్యపు పిండితో ముగ్గువేసి, కలశం ఏర్పాటు చేసుకోనీ అమ్మవారి ఫోటో లేదా రూపును తయారుచేసి అమర్చు కున్నారు. పూజా సామగ్రి, తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచారు. తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాశి ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేసి అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి, ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరాలను తయారుచేసుకుని, పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరాలను పూజించి ఉంచుకోవాలి. ఆవిధంగా తోరాలను తయారుచేసుకునీ, పులిహోర, పరవణ్ణం, బూరెలు అన్ని పిండి వంటలు నైవేద్యంగా సమర్పించి పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. అలాగే ఇరుగు పొరుగు వారికి, బంధువులకు ముత్తైదువులకు తాంబూలాలు సమర్పించారు.

# - అన్ని బస్సులకూ ఫ్రీ బస్ పథకం అమలు చేయాలి: తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష డిమాండ్

- ఏసీ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి
- షరతులు లేకుండా ఫ్రీ బస్సు పథకాన్ని అమలు చేయాలి
- పర్మిట్ రూమ్‌లకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి
- ప్రభుత్వం వెనక్కి తీసుకునేదాకా మహిళలమంతా పోరాడతాం
- వైయస్సార్సీపీ మహిళా విభాగం తరపున ప్రభుత్వానిక హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి:

ఫ్రీ బస్సు పథకం పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని, ఏసీ బస్సుల్లో సైతం మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాలని తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరుపతిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఫ్రీ బస్సు పేరుతో మహిళలను మోసం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. మద్యం షాపులకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌ల ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులను కూడా రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆమె ఇంకా ఏమన్నారంటే...

5 రకాల బస్సులోనే అని ఎన్నికలకు ముందు చెప్పలేదే?

ఫ్రీ బస్ హామీ, పర్మిట్ రూమ్‌లకు అనుమతులిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న రెండు కీలక నిర్ణయాలు మహిళలను వంచించేవిగా ఉన్నాయి. 2 కోట్ల మహిళల ఓట్లను కొల్లగొట్టడమే లక్ష్యంగా ఎన్నికలకు ముందు మహిళలకు భారీగా హామీలు గుప్పించిన కూటమి నాయకులు, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్నారు. ఇప్పటికే మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం పథకాల పేరుతో చేసిన మోసం చాలదన్నట్టు, ఫ్రీ బస్సు హామీని కూడా తూతూమంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నట్టు కనపడుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. కండక్టర్ ఏదైనా అడిగితే చంద్రన్న పేరు చెప్పండి. నేనే సేఫ్ డ్రైవర్ని అని ఎన్నికలకు ముందు చంద్రబాబు పదే పదే చెప్పుకున్నాడు. కానీ ఏడాది తర్వాత ఫ్రీబస్సు పథకాన్ని అమలు చేస్తూ కూడా కేవలం 5 రకాల బస్సుల్లో మాత్రమే ఉచితంగా ప్రయాణించే అవకాశం ఇచ్చారంటే ఆయన్ను ఏమనాలి? ఇది మోసం కాదా? రాష్ట్రంలో ఏ పుణ్యక్షేత్రానికైనా ఆర్టీసీ బస్సుల్లో రూపాయి చార్జీ లేకుండా ప్రయాణించవచ్చని చెప్పారే.. 40 కిమీల పరిధిలో మాత్రమే తిరిగే పల్లె వెలుగు బస్సుల్లో తిరుపతి నుంచి సింహాచలం ఎలా వెళ్లాలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సమాధానం చెప్పాలి. రాష్ట్రంలో 12 వేల ఆర్టీసీ బస్సులు తిరుగుతుంటే కేవలం 50 శాతం బస్సుల్లోనే ఫ్రీ బస్సు పథకం అమలు చేయడం మోసం కాదా? పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరి, సిటీ మెట్రో, ఎక్స్‌ప్రెస్‌లకు మాత్రమే ఈ స్కీమ్ అమలు చేస్తామని చెప్పారు. గరుడ, అమరావతి, ఇంద్ర, వెన్నెల, సూపర్ లగ్జరీ వంటి సర్వీసుల్లో చార్జీలు చెల్లించి ప్రయాణించాలని చెప్పడం ఓటేసిన మహిళలకు ద్రోహం చేయడమే అవుతుంది. అరకొరగా హామీలు అమలు చేయడాన్ని వైయస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఫ్రీ బస్సు హామీ అమలుకు పెట్టిన నిబంధనలు ప్రభుత్వం తొలగించాలి. అన్ని బస్సులకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని వైయస్సార్సీపీ డిమాండ్ చేస్తోంది.

మద్యాన్ని ప్రభుత్వం ఆదాయ వనరుగా చూస్తోంది

మద్యపానంతో రాష్ట్రంలోని ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా, అనారోగ్యంతో చితికిపోతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం విక్రయాలను అరికట్టాల్సిందిపోయి ప్రభుత్వమే ప్రోత్సహించే కార్యక్రమాలకు తెరదీయడం దురదృష్టకరం. గతంలో వైయస్సార్సీపీ ప్రభుత్వమే మద్యం విక్రయాలను చేపట్టి విచ్చలవిడి వాడకాన్ని నియంత్రించింది. మద్యం పట్ల ఆసక్తిని తగ్గించే విధంగా నాటి సీఎం వైయస్ జగన్ వ్యవహరిస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమీషన్లకి కక్కుర్తి పడి మద్యం అమ్మకాలను చంద్రబాబు తిరిగి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టాడు. లిక్కర్ వ్యాపారులకి ఇచ్చే కమీషన్లు కూడా 9.5 శాతం నుంచి 14 శాతానికి పెంచడం వల్ల ప్రభుత్వ ఖజానాకి ఏకంగా రూ.3వేల కోట్ల నష్టం జరిగింది. ఈ రూ.3 వేల కోట్లు నేరుగా టీడీపీ నాయకుల జేబుల్లోకి వెళ్లాయి. మరోపక్క మద్యం విచ్చలవిడి అమ్మకాల కారణంగా రాష్ట్రంలో మహిళల మీద దాడులు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా మద్యం విక్రయాలను ఇంకా పెంచి కమీషన్ల రూపంలో దోచుకోవడమే ధ్యేయంగా ఇప్పటికే రాష్ట్రంలో 3736 మద్యం షాపులుంటే వాటికి అనుబంధంగా పర్మిట్ రూమ్‌లకు అనుమతులిచ్చారు. అంటే ఇప్పటికే రాష్ట్రంలో 800 బార్లు కొనసాగుతుండగా ఈ 3736 పర్మిట్ రూమ్‌లు కూడా మినీ బార్లుగా మారే అవకాశం ఉంది. మద్యం విక్రయాలను ప్రభుత్వం ఆదాయ వనరుగా చూపిస్తుందే కానీ, మద్యం వల్ల మహిళల మీద జరుగుతున్న అఘాయిత్యాల గురించి ఈ ప్రభుత్వం ఆలోచించకపోవడం దారుణం. మహిళల రక్షణ పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిల లేదని చెప్పడానికి ఈ విధానాలే నిదర్శనం. పర్మిట్ రూమ్‌లకు అనుమతులిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని వైయస్సార్సీపీ డిమాండ్ చేస్తోంది

# టిటిడి అనుబంధ ఆలయాలలో ఘనంగా సౌభాగ్యం

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల:

టిటిడి మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆగష్టు 8వ తేదీ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా 52 టిటిడి అనుబంధ ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు అందించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలోని టీటీడీకి ఆలయాలలో సౌభాగ్యవతులకు గాజులు, కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, పసుపు దారాలు, శ్రీ పద్మావతీ అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించారు. తిరుచానూరు, నారాయణవనం , శ్రీకాకుళం, కార్వేటినగరం, దేవుని కడప, ఒంటిమిట్ట, హైదరాబాద్, సీతంపేట, పిఠాపురం, కీలపట్ల, అనంతవరం, రాజాం, సరిమల్లె, అమరావతి, విజయవాడ తదితర 52 ఆలయాల్లో సౌభాగ్యం కార్యక్రమం కింద సౌభాగ్యవతులకు గాజులు, కుంకుమ, పసుపు దారాలు, కంఃణాలను స్థానిక అధికారులు, శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. దాతల సహకారంతో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించారు. ఆయా ఆలయాలకు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బియ్యం తరలించేందుకు భారీ ఎత్తున సన్నాహాలు

## వరదలను దృష్టిలో పెట్టుకొని వేలేరుపాడు కేంద్రంగా రంగంలోకి దిగనున్న వ్యాపారులు.

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు మండలాన్ని కేంద్రంగా చేసుకొని గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని తరలించేందుకు సన్నాహాలను ముమ్మరం చేస్తున్నారు. ఈ ప్రాంతాలలో ప్రభుత్వం నుంచి ప్రజలకు అనేక రకాలుగా బియ్యం సరఫరా అవుతుంది. ఈ బియ్యాన్ని తక్కువ ధరలకు ప్రజల నుంచి కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ముకొని కొద్ది కాలంలోనే అధిక ధనాన్ని సంపాదించుకోవచ్చు అనే ఉద్దేశంతో కొందరు ఈ వ్యాపారానికి శ్రీకారం చుట్టే ప్రయత్నాలు ముమ్మరంగా ప్రారంభించినట్టు, విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ విధంగా ఇప్పటికే ఎక్కువ బియ్యం నిల్వలు ఉన్నాయన్న గ్రామాలను ఎంపిక చేసుకుని, 10, 11 రూపాయలకు కొనుగోలు చేసి తరలించే ప్రయత్నం ప్రారంభించారు. ఇదే జరిగితే ముంపు గ్రామాల ప్రజలు మరల "అన్నమో రామచంద్ర "అని అలమట్టించే రోజులు వస్తాయన్న భయాందోళన లు సైతం మరి ఎంతో మంది వ్యక్తం చేయడం విశేషం! ఇప్పటివరకు ఈ వ్యాపారంపై నిషేధం విధించడంతో ప్రజలంతా వారి వారి గృహాల్లో బియ్యం నిల్వలు ఉంచుకొని సంతృప్తిగా జీవించటం జరుగుతుంది. మరల ఈ వ్యాపారం ప్రారంభమైతే, గృహాల్లో మహిళలకు తెలవకుండానే పురుషులు బియ్యం మొత్తం అక్రమార్కులకు అందించి తులమోఫలము తీసుకొని మద్యానికి వెచ్చించే అవకాశాలు మెండుగా ఉన్నాయని మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటివరకు ఈ ఆలోచన లేని ఈ ఈ మండలంలో ఇప్పుడు ప్రారంభించే ఈ వ్యాపారానికి వెనక ఎవరై ఉంటారు ఉన్నది. నిగ్గు తేల్చి విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని బియ్యం వ్యాపారాన్ని కట్టడి చేయాలని, లేకుంటే మండల ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని పలువురు ప్రముఖులు సూచిస్తున్నారు.

# ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి

## కనకదుర్గమ్మ తల్లికి వైసిపి నాయకుల ప్రత్యేక పూజలు.



ప్రజాభూమి శంఖవరం

శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన కనకదుర్గమ్మ తల్లికి వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో మాజీమంత్రి వైసీపీ పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చి ప్రజలకు సేవలు అందించాలని అభిమానులు అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## ప్రత్తిపాడు కోడళ్ళ లక్ష్మీదేవి అమ్మవారి పూజ ఫలితంగా ఆశీర్వాద్దం...

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు కు చెందిన అనంత సంధ్య వీళ్ళిద్దరూ ప్రాణ స్నేహితులు. వీరు చాలా కాలం నుండి ఏ పండుగలు వచ్చినా వీళ్ళిద్దరూ కలిసే పండుగలు జరుపుకొనే ఆనవాయితీ. వీరిని ప్రత్తిపాడు కోడళ్ళు అది కూడా పిలుస్తుంటారు. వీరు చాలా కష్టపడి పని చేసుకుని బ్రతికే కుటుంబాలు. ఈ క్రమంలోనే శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం ఇద్దరూ కలిసి లక్ష్మీదేవి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పదిమంది ముత్తయిదులకు జాకెట్లు పండ్లు పువ్వులు శనగలు వాయినం గా ఇచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సంవత్సరంలో వచ్చే తొలి శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కి ముత్తైదువులకు జాకెట్లు పండ్లు, పువ్వులు, సెనగలు వాయనం గా ఇచ్చారు. ఈ వ్రతం ఆచరించడం మూలంగా హిందూ స్త్రీలకు ఐదోతనంతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయని సుఖశాంతులతో జీవనం గడపచ్చని పురాణాలు పూర్వీకులు వెల్లడిస్తున్నారు. ఈ కోవలోనే ప్రత్తిపాడు కు చెందిన అనంత సంధ్య అనే ప్రాణ స్నేహితులు ఈ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విరు ఇరువురిని ప్రత్తిపాడు ప్రజలు ప్రత్తిపాడు కోడళ్ళుగా పిలుస్తూ వీరికి కష్టపడి పని చేసుకుని బ్రతికే కుటుంబాలుగా పేరుగాంచారు. వీరిని మనమంతా ఆశీర్వదిద్దామా అంటూ ప్రత్తిపాడు ప్రజలు పిలుపునిచ్చారు. విరి పూజకు ఫలితం దేవుడు ఇస్తానని అందరం ఆశిద్దాం.

## జె.కొత్తూరు గ్రామ దేవత శ్రీ కనక దుర్గ అమ్మవారికి 5 లక్షల 50 వేల రూపాయల విలువైన బంగారు ఆభరణం బహుకరణ



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ కనక దుర్గ అమ్మవారు శ్రావణ శుద్ధ వరలక్ష్మి వ్రతము సందర్భంగా అమ్మ వారికి సుమారు ఐదు లక్షల యాభై వేల రూపాయల విలువ గల బంగారు హారం (బంగారు ఆభరణం) బహుకరించారు. ఆలయ భక్తులు ఇచ్చినటువంటి బంగారు వస్తువులు అన్ని కలిపి బంగారు హారం శ్రావణ శుద్ధ వరలక్ష్మి వ్రతము రోజు అమ్మవారికి బహుకరించడం విశేషం. కోరిన కోరికలు సిద్ధించే అమ్మవారిగా ప్రసిద్ధి చెందిన జే కొత్తూరు దుర్గమ్మ అమ్మవారికి నిత్యం వందలాదిగా భక్తులు వచ్చి దర్శించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు, ఆలయ చైర్మన్ మరియు ఆలయ కమిటి సభ్యులు, గుడి పాట దారులు, గ్రామ పెద్దలు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా బాక్సింగ్ అధ్యక్షుడిగా నాగేంద్ర కుమార్




ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా నూతన బాక్సింగ్ అధ్యక్షుడిగా ఇమిడిశెట్టి నాగేంద్ర కుమార్ ఎన్నికయ్యారు ఈనెల 8వ తేదీ శుక్రవారం ఉదయం పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ దగ్గిర కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సర్వ సభ్యుల సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా ఇమిడిసెట్టి నాగేంద్రకుమార్ ని సభ్యులందరూ ఏకగ్రీకంగా ఎన్నుకున్నారు నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ బాక్సింగ్ క్రీడాకారుల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాల అందిస్తాను అని అన్నారు

## నవర శ్రీదేవి భూదేవి సమేతవెంకటేశ్వర స్వామి నూతన ఆలయానికి విగ్రహాల అందించండి

### టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసిన వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కాకినాడ రూరల్ టిడిపి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో సామర్లకోట రూరల్ మండలం నవర గ్రామంలో నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి విగ్రహాలను అందించవలసిందిగా జగ్గంపేట శాసనసభ్యు లు జ్యోతుల నెహ్రూను కలిసిన గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధి నూకరాజు, రామదేవ సీతయ్య దొర, కేశవరపు సత్యనారాయణ, మేడిపోయిన వీర్రాజు, సిద్ధి సన్యాసిరావు తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వెంకటేశ్వర స్వామి నూతన విగ్రహాలు అందజేయవలసిందిగా జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ను కలిసి కోరడం జరిగిందని అన్నారు.



# స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి విద్యుత్ ఛార్జీలు నిలువు దోపిడీ ఆపాలి...

**ఏలేశ్వరం విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ...**
**సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు డిమాండ్**
**సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చెక్కల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




విద్యుత్ ఛార్జీలు నిలువు దోపిడీ ఆపాలి ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి అంటూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఏలేశ్వరంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలంటూ విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేశారు అనంతరం విద్యుత్ అధికారులు స్మార్ట్ మీటర్లు రద్దు చేయండి అంటూ మెమోరండ ఇవ్వడం శుక్రవారం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ పేదవాడికి పెనుభారం గా మారిన స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని ట్రూ ఆఫ్ చార్జీలను ఆపాలని అన్నారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల పేదవాడు ఎంత నష్టపోతున్నాడని విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ఒక మాట ఎన్నికల అయిన తర్వాత మరో మాట అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కన్వీనర్ రొంగల ఈశ్వరరావు,పిల్ల రాంబాబు ,రౌతు సత్యనారాయణ, వి.దొంగబాబు ,ఎన్.సత్యవతి, బి.వెంకటలక్ష్మి, వి.మంగ, వి.లక్ష్మీ, కె.రత్నం, బి.కుమారి,వి.చిరంజీవి, జి.నూకరాజు, ఎం.సమియిల్ ,వి.దావిద్, పి.లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకర్ల పూడి టిడిపి కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ వచ్చిన ప్రజలను ప్రత్తిపాడు మండలం, పెద శంకర్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "స్పందన" కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా నిర్వహించారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల నుండి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను తీసుకుని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చరవాణి లో మాట్లాడి వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని ప్రత్తిపాడు ఏలేశ్వరం రౌతులపూడి శంఖవరం మండలాలకు చెందిన వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద శంకర్ల పూడి చేరుకొని తమ ఆత్మీయమైన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను కలుసుకొని తమ తమ గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలను ఆమె దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే సత్యప్రభ వెంటనే స్పందించి ఆయా సమస్యలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో చరవాణిలో మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చేశారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభకు కృతజ్ఞతలు తెలిపారు

# ప్రత్తిపాడు నియోజకవర్గంలో బిజెపి పార్టీలో చీలికలు

**ఎవరికి వారే నియోజకవర్గంలో మండల అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గం ఎంపిక**
**జిల్లా పూర్వ అధ్యక్షులు ఓకే అయితే జిల్లా పూర్వ కార్యదర్శి మరో ఎత్తు...**
**పార్టీ పరిస్థితిని విన్నవించిన ఏలేశ్వరం పూర్వాధ్యక్షుడు కూరాకుల రాజా**

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

అందరికి నమస్కారం భారతీయ జనతా పార్టీ కొన్ని విధి విధానాలు ప్రకారం వెళుతుంది. జిల్లా ప్రెసిడెంట్ జిల్లా కమిటీలును, మండలం ప్రెసిడెంట్ లును, మండలం ఇంచార్జిలును నియమించుకుంటారు . మండలం ప్రెసిడెంట్ మండలం కమిటీలును నియమించు కుంటారు. అనగా మండల మోర్చా ప్రెసిడెంట్లును, మండలం ప్రధాన కార్యదర్శిలును, మండల వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీలును నియమించుకుంటారు. అలాగే మోర్చా మండల ప్రెసిడెంట్ మోర్చా మండల కమిటీని వేసుకుంటారు. ఏ నియోజకవర్గం వారిని హ నియోజకవర్గం ఇంచార్జిలుగా నియమించరు. పక్క నియోజకవర్గం వారిని పక్క నియోజకవర్గంలుకు ఇంచార్జి గా నియమిస్తారు అలాగే ఏ మండలం కు హ మండలంకు ఇంచార్జిలును నియమించరు. పక్క మండలం వారిని పక్క మండలంకు ఇంచార్జిలును నియమిస్తారు.ఇది మన బీజేపీ పార్టీ విధివిధానాలు.

ఇది ఇలా ఉంటే బిజెపి పార్టీ జిల్లా పూర్వ అధ్యక్షుడు ఏలేశ్వరం రూరల్ మండలానికి నూతన కార్యవర్గాన్ని రెండు రోజుల క్రితమే పూర్వ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్రావు ఇంటి వద్ద( బిజెపి కార్యాలయం ) ప్రకటిస్తే గురువారం ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో పార్టీ సీనియర్ కార్యకర్త జిల్లా పూర్వ కార్యదర్శి శ్రీనివాసరావు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి ప్రకటించారు. దీనిని బట్టి పరిశీలిస్తే ప్రత్తిపాడు నియోజకవర్గంలో బిజెపి పార్టీలో చీలికలు వచ్చాయని ప్రజలకు స్పష్టంగా అవగాహన అవుతుంది. జిల్లా పూర్వాధ్యక్షుడు చెరుకూరి రామ్ కుమార్ ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలను తిరిగి పార్టీ ప్రతిష్టకు భంగం కలగక కుండా వ్యవహరిస్తూ తన చిరకాల మిత్రులతో కలసి వారి యోగక్షేమాలను అడుగుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ఉడత భక్తిగా ఎంతో కొంత సేవలు అందిస్తున్నారు. అలాగే సిరిపురం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు జిల్లా పూర్వ కార్యదర్శి కొల్లా శ్రీనివాసరావు కూడా తనదైన శైలిలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం అన్వేషిస్తూ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో మరి ఏది ఏమైందో గానీ నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలంలో బిజెపి పార్టీ సీనియర్లు సీనియర్లుగాను జూనియర్లు మరో సీనియర్లతో కలిసి ఎవరికీ వారు యమునా తీరే అన్నా చందన తమ పార్టీ నాయకులకు మచ్చతేస్తూ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు చేయడం తో ప్రజలను మభ్యపెట్టడం ఎంతవరకు సబవని ఆ పార్టీ నాయకులే అనగా ఏలేశ్వరం బిజెపి పూర్వ అధ్యక్షుడు కూరాకుల రాజా విమర్శతో ఈ కుంపట్ల గాదా బయటకు పొక్కింది.

# పుష్కర సాగునీటి కోసం రైతన్నల ఎదురుచూపులు. కనికరించని కూటమి ప్రభుత్వం

## ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠం శెట్టి సూర్యచంద్ర.





ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం తాళ్లూరు వద్ద ఉన్న పుష్కర లిఫ్టును, సూర్యచంద్ర మరి కొంతమంది రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో పుష్కర ఆయకట్టు రైతులను శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మోసం చేశారని, నేడు పుష్కర ఆయకట్టు రైతులు అగమ్య గోచరంగా అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నా రూ ఎన్ని కల ముందు ఓటేసి గెలిపించండి గెలిచిన వెంటనే పుష్కర తాళ్లూరు లిఫ్ట్, పైపులైను పూర్తిగా మార్చి సాగునీరు అందిస్తానని వాగ్దానాలు చేసి గద్దెనెక్కేక ఈ ఒక్క పంటకు విరామం ఇవ్వండి నిధులు తెస్తాను,పనులు చేయిస్తాను వచ్చే పంటకు పూర్తిస్థాయిలో నేను నీరిస్తాను అని నమ్మబలికిన శాసనసభ్యులు పుష్కర రైతులను మోసం చేశారని సూర్యచంద్ర ఆరోపించారు. గత సంవత్సరంలో ఈ ఒక్క పంటకి ఆగండి వచ్చే పంటకు తప్పనిసరిగా నీరిస్తాను అన్న ఎంఎల్ఏ జ్యోతుల నెహ్రూ మాటలు నమ్మి గత నెల రోజుల నుండే పుష్కర ఆయకట్టుకి సంబంధించిన అన్ని గ్రామాలలో రైతులు పంటలకు పెట్టుబడి పెడుతున్నారని వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నారని పుష్కర నీరు రాకపోవడం వల్ల వేసిన పంటలు, నారుమడులు ఎండిపోయి రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు.సాగునీరు ఇవ్వలేనప్పుడు పంటకాలాని కంటే ముందుగానే బాధ్యత కలిగిన శాసనసభ్యునిగా సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించ వలసిన అవసరం ఉందని అలా చేయకుండా ఇదిగో గ్రాంట్ తెస్తున్నాను, అదిగో గ్రాంట్ తెస్తున్నాను అని 14 నెలల నుండి కాలయాపన చేస్తూ రైతులను మోసం చేసి రైతన్నలను నట్టేట ముంచారని పాటంశెట్టి సూర్యచంద్ర ఆరోపించారు . ఇప్పటికైనా ఎమ్మెల్యే గారు స్పందించి కనీసం రెండు కోట్ల రూపాయలు నిధులు తెచ్చి పాడైన పైప్లైన్లు, మోటార్లు రిపేర్లు చేయించి ఈ సంవత్సరం పంట గట్టెక్కించాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. సాగునీరు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రైతులకు నీరు ఇవ్వకుండా అన్యాయం చేస్తే రైతులు పక్షాన అండగా నిలబడి రైతులకు న్యాయం జరిగే విధంగా పోరాడుతామని సూర్యచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15న గోకవరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం

ప్రజా భూమి జగ్గంపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆగస్టు 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం డిపో నుండి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించేందుకు గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సుచరిత మార్గరెట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే నెహ్రూ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూసూపర్ సిక్స్' హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ వసతి 'స్త్రీ శక్తి' పేరుతో ఈనెల 15వ తేదీ నుంచి అమల్లోకి వస్తోంది. ఆ రోజు నుంచి మహిళలు ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రమంతా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. అని అన్నారు. 'మన రాష్ట్రానికి చెందిన మహిళలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్లు.. ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డును చూపించి.. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. అయితే నాన్‌స్టాప్ అంతర్రాష్ట్ర సర్వీసులు, ఇతర కేటగిరీ బస్సులకు, కాంట్రాక్ట్ క్యారేజ్ సర్వీసులు, చార్టెడ్ సర్వీసులు, ప్యాకేజీ టూర్లకు ఇది వర్తించదు. అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్.. ఏ. అప్పారావు, ఎస్ ఎమ్ రావు ఎడిసి, కార్మిక పరిషత్ యూనియన్ నాయకులు. వీరభద్రరావు.జంగేటి ,పదిలం శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ పూలపర్తి బుజ్జి, దొర తదితరులు పాల్గొన్నారు



## అనంత"లో హర్ ఘర్ తిరంగ ర్యాలీ

ప్రజాభూమి, అనంతపురము




అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీని శుక్రవారం నగరంలోని టవర్ క్లాక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా పర్యాటక అధికారి, నోడల్ అధికారి జయకుమార్ బాబు, అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, తహసీల్దార్ హరికుమార్, క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, ఆన్ సెట్, పోలీసు శాఖ అధికారులు, అన్ని క్రీడల యువత, పౌరులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి జయకుమార్ బాబు, ఆర్డీఓ కేశవనాయుడు, తదితరులు మాట్లాడుతూ, ఈ నెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగ ప్రచారంలో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీని విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## ధ్వంసమైన ఈదల వంక బ్రిడ్జి

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ నుండి యోగివేమన ప్రాజెక్టు ప్రక్కన మల్లేపల్లి కి వెళ్లే రహదారిలో గల ఈదులవంక బ్రిడ్జి ధ్వంసం అయింది. గత మూడు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఈ బ్రిడ్జి ఈ బ్రిడ్జి కుప్ప కూలింది. అప్పటినుండి రెండుసార్లు తాత్కాలిక మరమ్మత్తులు చేసి రాకపోకలు సాగించేవారు. అయితే మూడు రోజులుగా కురిసిన వర్షానికి అది కూడా పూర్తిస్థాయిలో దెబ్బతింది. దీంతో అటు వైపు ఉన్న 14 గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో ఆ ప్రాంత ప్రజలు ముదిగుబ్బకు రావాలంటే అదనంగా 10 కిలోమీటర్లు ప్రయాణించి రావాల్సి ఏర్పడింది. మల్లేపల్లి, ఆకుతోటపల్లి, తాండ, గుట్టకిందపల్లి, బసిరెడ్డిపల్లి, ఇరికిరెడ్డిపల్లి, టీఎన్ పాలెం, వెంకన్నగారిపల్లి, దిగువపల్లి, సిరగారిపల్లి, తప్పెటవారిపల్లి, రామిరెడ్డిపల్లి తదితర గ్రామాల రైతులు ప్రజల ఇబ్బందులు దృష్ట మండల టిడిపి నాయకులు తుమ్మల మనోహర్ ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన ఆదేశాలతో మనోహర్ క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ విషయం గూర్చి మండల అధికారులు, ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ నీటి ఉద్రితిని బట్టి శాశ్వత పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వారు తెలిపారు.

## గుంత తీశారు... వదిలేశారు.!

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ధర్మపురంలో మున్సిపల్ అధికారులు పెద్ద పాటి గుంతను తీసి అలాగే వదిలేశా రు, దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆరో వార్డు లో ఏదో పైప్ లైన్ నిమిత్తం పెద్ద గుంతను మున్సిపల్ అధికారులు తవ్వించారు. పెద్ద గుంతను తీసి దాదాపు వారం రోజులు అవుతున్నా దాన్ని పూడ్చి వేయలేకపోవడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఇద్దరు వ్యక్తులు గాయాల పాలయ్యారు. మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకుని గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

## క్రీడలను ప్రోత్సహించాలి

**-ఇండోర్ క్రికెట్ ఏర్పాటు చేయడం అభినందనీయం**

**-మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించి నైపుణ్యత కనబరిచే క్రీడాకారులను రాష్ట్ర, దేశస్థాయికి ఎదిగేలా సహకరించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్పలు పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని టీచర్స్ కాలనీలో వెంకటేష్ వైష్ణవ్, ప్రదీప్ వైష్ణవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇండో ర్ క్రికెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రికెట్ ఆట ఆడటం కోసం ప్రత్యేకమైన వలతో ఇండోర్ క్రికెట్ ను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఎంతో ప్రాచుర్యం పొందిన క్రికెట్ క్రీడకు మరింత క్రీడాకారులను చేరువ చేయాలన్న ఉద్దేశంతో ఇండోర్ క్రికెట్ ఏర్పాటు చేయడం క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా నెట్ క్రికెట్ ను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేశారన్నారు. ప్రతిరోజూ క్రికెట్ ఆడటం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలతో పాటు క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవచ్చన్నారు. క్రికెట్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

**-పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు బాబావలి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సెలవు రోజుల్లో విద్యాసంస్థలు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని బీసీ హాస్టల్ లో పిడిఎస్ యూ విద్యార్థి సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వ సెలవులు ఉన్నాయని, ఈ ప్రభుత్వ సెలవు రోజులలో కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సంబంధిత విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెలవు రోజులలో విద్యార్థులకు తరగతుల నిర్వహించడం వల్ల విద్యార్థులకు మానసిక ఆవేదనకు గురవుతారని వాపోయారు. సెలవు రోజులలో ఏ విద్యాసంస్థలు కూడా నిర్వహించకూడదని రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు తెలిపినప్పటికీ వాటిని పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా పలు కార్పొరేట్ కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పద్ధతులను ఆయా యాజమాన్యాలు మానుకోవాలని, సెలవు రోజులలో ఎలాంటి తరగతులు నిర్వహించకూడదని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే అలాంటి విద్యాసంస్థల ముందు ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా సహ కారదర్శి భగత్ రాజు, పట్టణ నాయకులు అనుదీప్, నాజీర్, మహేష్, నవీన్, తిమ్మరాజు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఉద్దేశ్య పూర్వకంగా దుష్ప్రచారం

**నా పేరు చెప్పి బెదిరిస్తే.. ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే చాలాసార్లు చెప్పారు**

**రాజకీయ పబ్బం కోసం ఇలా చేస్తున్న వారు మూల్యం చెల్లించుకుంటారు**

**అర్బన్ టీడీపీ నాయకులు**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై కొందరు వ్యక్తులు ఉద్దేశ్య పూర్వకంగా దుష్ప్రచారం చేయిస్తున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహలు టీడీపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేని విషయాల్లో ఆయన పేరు వాడుతూ గత కొన్ని రోజులుగా రాజకీయ కుట్రలు చేస్తున్నారన్నారు. నిన్నటి రోజున ఓ మహిళ తమ స్థలం వివాదంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన బంధువుల పేర్లు చెప్పడం సరైంది కాదన్నారు. ఆమెకు అధికారులు ఎవరూ న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఉంటే.. దానిపై కచ్చితంగా స్పందించేవారన్నారు. కానీ ఎవరో సబ్ రిజిస్ట్రార్ చెప్పారని ఎమ్మెల్యే, ఆయన వర్గీయుల పేర్లు ఎలా చెబుతారన్నారు. తన పేరు చెప్పి బెదిరిస్తే నా దృష్టికి తీసుకు రావాలని.. ఇప్పటికే ఎమ్మెల్యే దగ్గుపాటి చాలా వేదికలపై చెప్పారని గుర్తు చేశారు. ఒకవేళ సబ్ రిజిస్ట్రార్ అలా చెప్పి ఉంటే ఎందుకు ఎమ్మెల్యే వద్దకు రాలేదని, లేదా పార్టీ పెద్దలకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఆమె వెనుక కొందరు వ్యక్తులు ఉండి.. ఇలాంటి మాటలు మాట్లాడించారని వారు అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు వెంటనే ఆమెను విచారించి.. దీని వెనుక ఎవరున్నారో బయటపెట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇన్ని రోజులుగా ఇలాంటి దుష్ప్రచారం చేయిస్తూనే ఉన్నారని, ఇక మీదట ఇలాంటి వాటిని ఉపేక్షించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈడిగ నాగభూషణం, రూపనగుడి రవి రాయల్, జయరాం నాయక్, కంటాదేవి, సుంకన్న, చందు, పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడండి

**గ్రామ సభలో వినతిపత్రం సమర్పించిన సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య.**

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలోని అరకటవేముల గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి జాతీయ రీసర్చ్ అధికారులు డా. సాంబశివరావు , నవ్య గారికి సిపి పార్టీగా మండలంలోని సమస్యలు పరిష్కారానికై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగామండల కార్యదర్శి డి పెద్దయ్య మాట్లాడుతూ! వామపక్ష పార్టీల పోరాటాలతో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడండి. ఉపాధి హామీ పథకం సామాన్య ప్రజలకు ఒక వరం లాంటిది. ఎందుకంటే 20 ఎకరాల సాగు భూమి ఉన్న రైతు కూడా వర్షాలు సరిగా పడక లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పెట్టిన పంట సాగు చేసినా పంటలు పండక అప్పుల పాలవుతున్నారు. ఉపాది హామీ పనులకు పోతూ జీవనం చేస్తున్నారు. కావున ఉపాధి హామీ పనులు రెండు పూటల విధానాన్ని రద్దుచేసి ఒక్క పూటే పని చేసేటట్లు చేయాలి. అలాగే పనుల వద్ద మౌలిక వసతులు కల్పించి పని దినాలు 200 రోజులు చేసి పని అడిగిన ప్రతి ఉపాధి కూలీకి పని కల్పించాలి, రోజు వేతనం 700 రూపాయలు ఇచ్చి కూలీలకు పనిముట్లు వెంటనే ఇవ్వాలి. సీసీలు గ్రామ సభలో సందర్శించడం లేదు. ప్రతి నెల ప్రతి గ్రామంలో గ్రామ సంఘంలో వివో సమావేశాలు జరగాలి, ఆ సమావేశాలలో సభ్యులు చెల్లించిన అప్పుల చెల్లింపు అప్పుల నిలువ చదివి వినిపించాలి, బైలా ప్రకారం ఉన్నది. అయితే మండలంలో ఎక్కడ వివో సమావేశాలు జరిగినట్లు లేదు. డ్వాక్రా సంఘాల ద్వారా ఏ యే లోన్లు వస్తాయో పూర్తిగా సభ్యులకు తెలియదు. కావాలంటే సభ్యును విచారించి చర్యలు చేపట్టండి. డ్వాక్రా తర్పణ "ఉన్నతి,శ్రీనిధి, బ్యాంకుపొదుపు," లోన్లు తప్ప మిగతా లోన్లు గురించి సభ్యులకు ఎవరికి తెలియదు. మిగతా లోన్లు సిఐఎఫ్, పి ఎం ఈ జి పి, ఎస్ వి ఈ పి, ఫుడ్ ప్రాసెస్ లోను, ఇలాంటి లోన్లు సభ్యులకు అవగాహన కల్పించాలి, సీసీ కి ఆన్ మేటర్ కు, అంతో ఇంతో సంఘం లీడర్ కు మాత్రమే తెలుసు, మిగతా సంఘ సభ్యులకు తెలియదు. అలాగే మండలంలో దాదాపు గత 15 సంవత్సరాలుగా 50 లక్షల రూపాయలు అవినీతి జరిగిందని పత్రికలో వచ్చింది. నామ్ కా వాస్తుగా రికవరీ చేసినారు. కానీ ఇంకా ఎంత రావాలి పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేయాలి, అలాగే గ్రామాలలో మహిళలు యానిమేటరుగా ఉన్నారు కానీ వారి భర్తలు విధులు నిర్వహిస్తున్నారు. వారి భర్తలు, సభ్యులకు లోన్లు పై అధికారులు ఇవ్వండి అని చెప్పినా లోన్లు రాకుండా చేస్తున్నారు. కావున వీటిపై కూడా పూర్తి విచారణ జరిపించి వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా జాతీయ రీసర్చ్ అధికారులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో బలరాముడు, ఓబుళపతి, నారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 11వ మహాసభలు

ప్రజాభూమి, పుట్లూరు.




భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సింగనమల నియోజకవర్గ 11వ మహాసభలు శింగనమల నియోజకవర్గంలోని మండల కేంద్రము శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ మహాసభల సందర్భంగా సిపిఐ పార్టీ సింగనమల నియోజకవర్గం కార్యవర్గ సభ్యునిగా వీటి రామాంజి ని ఎంపిక చేసినందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ కి మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ కి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పాలెం నారాయణ స్వామి మరియు చిరుతల మల్లికార్జున గారికి నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామికి వీటి రామంజి హృదయపూర్వక విప్లవ ధన్యవాదములు తెలియజేస్తూ నాపై నమ్మకంతో నన్ను నియోజకవర్గ కార్యవర్గంలోకి అవకాశం కల్పించినందుకు వారి నమ్మకాన్ని నిలబెడుతూ నియోజకవర్గంలోని అనేకమైనటు వంటి ప్రజా సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని అలాగనే సింగనమల నియోజక వర్గం లోని యల్లనూరు మండలానికి ఇన్చార్జిగా కేటాయించినందుకు యల్లనూరు మండల ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం ప్రజాసేవ కోసం పాటుపడతానని తెలియజేస్తూ నియోజకవర్గంలోని సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేస్తూ నన్ను ఆదరించి వారందరికీ నన్ను అభిమానించిన వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగినది.

## మైనార్టీల సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉంది..-మక్కా యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరికి రూ. లక్ష సబ్సిడీ

**-హజ్ కమిటీ చైర్మన్ హుస్సేన్ భాషా సాబ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనార్టీల సంక్షేమం కోసం టిడిపి కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హుస్సేన్ భాషా సాబ్ పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంకు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ముస్లీం మైనార్టీ నాయకులు, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హుస్సేన్ భాషా సాబ్ మాట్లాడుతూ, గత సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ హజ్ కి వెళ్ళే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు సబ్సిడీని వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ముస్లిం మైనార్టీలు పవిత్ర హజ్ యాత్రకు వెళితే దానికి సంబంధించిన సబ్సిడీని సైతం జగన్ ఇవ్వలేదన్నారు. విజయవాడ నుంచి మక్కా యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరికి రూ.లక్ష సబ్సిడీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. హజ్ కు వెళ్లే యాత్రికులు ఆంధ్రప్రదేశ్ సంబంధించిన విమానాశ్రయం నుంచి వెళ్లే విధంగా దరఖాస్తులు చేసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు రాష్ట్రాల నుండి హజ్ యాత్ర ప్రారంభిస్తే ఈ సబ్సిడీ వర్తించదని తెలిపారు. హజ్ యాత్రికులు ఈ విషయాన్ని గమనించి విజయవాడ నుంచి వెళ్లే విధంగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అలాగే మైనార్టీలకు ఇమామ్, మౌజన్లకు రూ. 10,000 వేతనాలు అందించడం జరిగిందన్నారు. త్వరలోనే దుల్హాన్ పథకం కూడా ప్రారంభం కాబోతుందని తెలిపారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో జామియా మసీదు కోసం రూ. 2.50 కోట్ల పనులు జరుగుతున్నాయని, మైనార్టీ సోదరుల కుటుంబాలల్లో వెలుగు నింపాలని ఒక్క హిందూపురం పురపాలక సంఘంలోనే 260 మందికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విజయవాడ విమానాశ్రయం నుంచి మక్కా యాత్ర ప్రయాణాన్ని ప్రారంభిస్తే, వారికి ఖాతాలో లక్ష రూపాయలు జమ అవుతుందని, ఈ అవకాశాన్ని హజ్ యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ డైమండ్ బాబా, టిడిపి పట్టణ అధ్య క్షులు ప్రెస్ వెంకటేష్, హచ్ కమిటీ సభ్యుడు బాబా ఫక్రుద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఎన్ అజ్మతుల్లా, కౌన్సిలర్ ఆయూబ్, నాయకులు నజీర్ అహ్మద్, దాదాఖాన్, అమీన్, ఫక్రుద్దీన్, భాషా, అన్వర్, ఫాజిల్, మహబూబ్ భాషా, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఆసుపత్రిలో వైద్య చికిత్సల కొరకు వెబ్సైట్లో ముందుగానే సదుపాయం

**స్పందన హాస్పిటల్ అధినేతలు..డాక్టర్ బషీర్,డాక్టర్ సోనియా**

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలోని పుట్టపర్తి రోడ్ స్పందన హాస్పిటల్, అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో టోకెన్ పద్ధతికి స్వస్తి చెప్పి రెండు రకాలుగా వెబ్సైట్ లోను, మొబైల్ యాప్ (ఆండ్రాయిడ్ యాప్) ఇలా ద్వారా ముందుగానే వైద్యులను సంప్రదించేందుకు అపాయింట్మెంట్ చేసుకొనే అవకాశాన్ని కలిగిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్,డాక్టర్ సోనియాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణములో స్టిక్కర్స్ ను విడుదల చేశారు. అనంతరం డాక్టర్ బషీర్ మాట్లాడుతూ, వెబ్సైట్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, వైద్యులు, ఆరోగ్యపరమైన సలహాలు సూచనలు, వైద్యుల టోకన్స్ ముందుగా బుక్ చేసుకునే సదుపాయం కలదని తెలిపారు. అదేవిధంగా మొబైల్ యాప్ లో గూగుల్ ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చు అని, వైద్యుల టోకెన్ కోసం ఎదురు చూడకుండా ముందు రోజే టోకన్స్ బుక్ చేసుకునే అవకాశాన్ని తాము కల్పించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీనివల్ల సమయం వృధా కాకుండా అనుకున్న సమయంలోనే ఆసుపత్రిలో వైద్యుల వద్ద వైద్య చికిత్సలను అందించుకునే గొప్ప అవకాశం లభిస్తుందని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల సౌకర్యం కోసం ఈ వెబ్సైటు, మొబైల్ యాప్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 24 గంటల కన్నా ముందుగానే తమ అపాయింట్మెంట్ బుక్ చేసుకునే అవకాశం కలదు అని తెలిపారు. స్పందన ఆసుపత్రిలో ఉన్న అధునాతన వైద్య సేవ,ప్రత్యేక వైద్య సేవ,ప్రత్యేక వైద్యుల వివరాలు, ఆపరేషన్, డయోగ్నిస్టిక్ పరీక్షల వివరాలతో టోకెన్లు కూడా బుక్ చేసుకునే సౌకర్యం మా స్పందన హాస్పిటల్ కల్పించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా మరింత సులభంగా వాటిని డౌన్లోడ్ చేసుకోవడం కోసం క్యూఆర్ కోడ్ కూడా అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. కావున ప్రజలు తమ సమయాన్ని ఆదా చేసుకోవడం కోసం వైద్య సేవలు పొందడం కోసం ఈ సౌకర్యాలను ప్రజలు వినియోగించుకోవలసినదిగా వారు తెలిపారు.

## చైన్ స్నాచింగ్

ప్రజాభూమి, పుట్లూరు



మహిళా మెడలోని బంగారపు గొలుసును దుండగులు దొంగలించిన ఘటన పుట్లూరు మండలంలోని కోమటికుంట్ల గ్రామం నందు శుక్రవారం చోటుచేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున ఇంటి ముందర కలాపుచల్లుతున్న నాగేశ్వరమ్మ అనే మహిళమెడలో నుంచి గుర్తుతెలియని దుండగులు బైక్ పై వచ్చి ఆమె మెడలోని మూడు తులాల బంగారం అపహరించినట్లు పోలీసులు తెలిపారు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం సంఘటనా స్థలాన్ని సిఐ సత్యబాబు, పోలీస్ సిబ్బందిపరిశీలించారు.

## జడ్పీటిసి ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న పంచమర్తి అనురాధ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి కడప జిల్లా , రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నిక ఈనెల 12వ తేదీన జరగనున్న జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డిని ఒంటిమిట్ట మండలంలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నేడు కొండమాచపల్లిలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, ఖాది,గ్రామీణ పరిశ్రమల డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ కేకే చౌదరి, సీనియర్ నాయకురాలు కుసుమ కుమారి, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, కూటమి శ్రేణులు, స్థానిక ప్రజలు అభ్యర్థి సతీమణితో కలిసి ఇంటి ఇంటికి కరపత్రాలను పంచుతూ కూటమి ప్రభుత్వం లో జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడిమెళ్ళ శ్రీనివాసరాజు, మునగపాటి వెంకటరమణ, ఆలూరి వెంకటసుబ్బయ్య, నామాల వెంకటయ్య, మాజీ సర్పంచ్ మామిళ్ళ శ్రీహరి, భోగ శంకరయ్య, లక్ష్మీపతి,పూల లక్ష్మీ నరసయ్య, పెడకాల సుధాకర్ రాయల్, పివిఆర్ కుమార్, ఆకుల చలపతి, నారదాసు రామచంద్ర, పత్తి నారాయణ, శివశంకర్ రాజు, సాయి రాజు,సురేంద్ర మరియు కూటమి ప్రభుత్వం ముఖ్య నాయకులు ,కార్యకర్తలు అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం





ప్రజాభూమి ఒంటిమిట్ట:

శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో వరలక్ష్మి వ్రత మహోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వ్రతాన్ని నిర్వహించగా, గ్రామీణ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబ శాంతి, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు. వ్రతాచరణలో భాగంగా ప్రత్యేక పూజలు, అలంకారాలు చేపట్టగా, ఆలయ ప్రాంగణం సంప్రదాయ శుభచిహ్నాలతో ఆధ్యాత్మిక భావనతో నిండిపోయింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వరలక్ష్మీ వ్రత మహిమను వివరించారు. వారు మాట్లాడుతూ “వరలక్ష్మీ వ్రతం అనేది ధన, ధాన్య, ఐశ్వర్యాలు ప్రసాదించే లక్ష్మీదేవిని ప్రార్థించే పవిత్రమైన వ్రతం. శ్రద్ధ, భక్తితో చేసిన ఈ వ్రతం ఫలితం తరం తరాలకూ అనుగ్రహిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.. లక్ష్మీదేవిని మనస్ఫూర్తిగా పూజిస్తే ఆమె అనుగ్రహం తప్పక లభిస్తుంది,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ, తిథి దేశ సిబ్బంది పెద్ద సంఖ్యలో మహిళలుపాల్గొన్నారు.

## ఒంటిమిట్ట పెద్ద మసీదులో ముస్లింల మద్దతుకు విజ్ఞప్తి

ప్రజా భూమి ఒంటిమిట్ట



ఒంటిమిట్టలోని పెద్ద మసీదులో శుక్రవారం నాడు ముస్లింల మధ్యాహ్న ప్రార్థనల అనంతరం రాష్ట్ర ముస్లిం మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ రాష్ట్ర మైనార్టీ నాయకుడు అమీర్ బాబు ముస్లిం మత పెద్దలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మసీదు ముత్తవల్లి అమానుల్లా , రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి డాక్టర్ జిలాని భాష, ఇతర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ తరఫున రానున్న జడ్పిటిసి ఎన్నికలలో ముస్లింల మద్దతు కోరుతూ మంత్రి ఫరూక్ ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ముస్లింల పాత్ర కీలకమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ముస్లిం మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మాజీ సర్పంచ్, మాజీ డైరెక్టర్, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు కొమర వెంకట నరసయ్య గారు, జడ్పిటిసి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి కి ముస్లింల మద్దతు అభ్యర్థించారు.తెలుగుదేశం పార్టీ కలయికగా ఏర్పడిన ఎన్డీఏ గూటికి ముస్లిం సోదరుల మద్దతు రాష్ట్రాభివృద్ధికి ఒక బహుమతిగా ఉండనుందని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో ముస్లింలకు మరింత అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ సుబ్బా నరసయ్య నాయుడు పార్టీ నాయకులు, ముస్లింమత పెద్దలు పాల్గొన్నారు.

## నైతిక విలువలు కలిగిన వ్యక్తి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

### - శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రా రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నైతిక విలువలు కలిగిన వ్యక్తి అని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్, టిడిపి నాయకులు సింగారెడ్డి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. రాంగోపాల్ రెడ్డి కి నైతిక విలువలు కమిటి చైర్మెన్ పదవి లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. నైతిక విలువలు అనేవి వ్యక్తి ఆలోచన, ప్రవర్తన, నిర్ణయాలలో ప్రతిబింబించే సద్గుణాలు అని అన్నారు. ఇవి సమాజ అభివృద్ధికి పునాది రాయి వంటివి. నిజాయితీ, న్యాయం, పరస్పర గౌరవం, సమానత్వం, కర్తవ్య నిబద్ధత వంటి లక్షణాలు నైతిక విలువలలో ప్రధానమైనవి. ప్రజాసేవలో ఉన్నవారు ఈ విలువలను పాటించినప్పుడే ప్రజల నమ్మకం నిలుస్తుందని తెలిపారు. రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఈ విలువలను ఆచరిస్తూ, రాజకీయ జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని జయచంద్రారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, చంద్రాయుడు, బాదుల్లా రెడ్డి, గోపాల్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో మత్తు పదార్థాలు సేవిస్తే కఠిన చర్యలు

### - ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు నిర్వహిస్తున్న శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా ఎవరైనా గండిక్షేత్రం లో మత్తు పదార్థాలు సేవిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం ఆయన గండిక్షేత్రంలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గండిక్షేత్రములో దేవస్థానం తరఫున బ్రీతింగ్ అనలైజర్ (మత్తు పానీయాలు, మత్తు పదార్థములు సేవించిన వారిని గుర్తింపు పరికరం) అందుబాటులో ఉంచడమైనదని తెలిపారు. ఆలయ సిబ్బంది, భక్తాదులు మరియు వసతి గదులలో సేవర్థులు, షాపింగ్ కాంప్లెక్స్ బాడుగ దారులు మరియు ఇతరులు ఎవరైనా గాని అనుమానాస్పదముగా ప్రవర్తించిన, మద్యం సేవించిన మత్తు పదార్థములు తీసుకున్న అటువంటి వారిని బ్రీతింగ్ అనలైజర్ ద్వారా గుర్తించి పోలీసు శాఖ వారికి ఫిర్యాదు చేసి, కేసులు నమోదు చేయిస్తామని గండి క్షేత్రం ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య హెచ్చరించారు.

## అభివృద్ధి బాటలో రాష్ట్రం - ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీఏ గెలుపు తథ్యం

### ఒంటిమిట్టలో 'సూపర్ సిక్స్' పథకాలతో విజయం భరోసా: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:

రాష్ట్రంలో గత 14 నెలలుగా సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడుస్తోంది. ఈ అభివృద్ధిని చూసే ప్రజలే ఇప్పుడు ఓటుతో ఆశీర్వదించబోతున్నారని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జి చమ్మర్చి జగన్మోహన్ రాజు అన్నారు. శుక్రవారం నాడు ఒంటిమిట్ట మండలంలోని చిన్న కొత్తపల్లి, సాలాబాదు, గంగా పేరూరు, మలకాటి పల్లి, తదితర గ్రామాల్లో పర్యటించారు. స్థానిక ప్రజలతో సన్నిహితంగా మమేకమై అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు ముందుగా సాల బాద్ గ్రామంలో టిడిపి నాయకుడు సాలా బాదు బుజ్జి ఆధ్వర్యంలో గజమాల వేసి దృశ్యాలతో సత్కరించి బాణాసంచా కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు గ్రామంలో జడ్పిటిసి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు బుజ్జి ఇచ్చిన విందులో పాల్గొని మండలంలోని కీలక నేతలతో కొద్దిసేపు సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:“గత ప్రభుత్వ హయాంలో ఒంటిమిట్ట మండలానికి అభివృద్ధి అనే మాటే తెలియదు. కానీ ఇప్పుడు 14 నెలల్లోనే గ్రామాలు మారుతున్నాయి. ప్రజల మనోభావాలను అర్థం చేసుకుంటూ, అభివృద్ధిని నడిపించడమే మా లక్ష్యం.” సూపర్ సిక్స్ పథకాలు %-% అభివృద్ధికి శ్రీరామ రక్ష ప్రజల నిత్యజీవితాన్ని మార్చేలా



రూపొందించిన టిడిపి 'సూపర్ సిక్స్' పథకాలను మంత్రి రాంప్రసాద్ రెడ్డి విశేషంగా వివరించారు. ఈ పథకాలు ముస్లింలతోపాటు అన్ని వర్గాల ప్రజలకు సదుపాయాలు కల్పిస్తున్నాయని తెలిపారు. ఓటుతో అభివృద్ధికి మద్దతు ఇవ్వండి ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి అడ్డలూరి ముద్దుకృష్ణారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒంటిమిట్టకు ప్రత్యేక గుర్తింపు – టిడిపి ప్రభుత్వ హస్తంఈ సందర్భంగా మంత్రి చెబుతూ:“ఒంటిమిట్టను స్టేట్ టెంపుల్ గా గుర్తింపు పొందేలా చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదే. అలాగే చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్ల అందించడంతో వ్యవసాయాభివృద్ధికి బలమైన బాట వేసింది టిడిపి ప్రభుత్వమే.” కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్ రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు అడ్వకేట్ రామదాసు, హరినాథ్ రెడ్డి, మౌలాలి, బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు,ఎన్డీఏ కూటమి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ సునీతమ్మను కలిసిన కాంగ్రెస్ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పులివెం దుల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి శుక్రవారం పులివెందులలో వైయస్ వివేకానంద రెడ్డి నివాసంలో వైయస్ సునీతమ్మను, నర్రెరెడ్డి రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా ప్రచారంలో పాల్గొనడానికి పోవడానికి ముందు వారి ఆశీర్వాదం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మొయిళ్ళ శివ కళ్యాణ్ రెడ్డికి మద్దతు



తెలపాలని కోరినట్లు ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు అసెంబ్లీ ఇన్చార్జి సింగం శివ మోహన్ రెడ్డి కడప పట్టణ అధ్యక్షుడు గౌస్ పీర్, లింగాల మండల అధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి, వేంపల్లి మండల అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేష్ బాబు మరియు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థికి మద్దతు తెలపండి - ఓటుతో అభివృద్ధిని నిలబెట్టండి

### జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ అధికారి కృష్ణ పిలుపు

ప్రజా భూమి ఒంటిమిట్ట:

మండలంలో జరగనున్న జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అడ్డలూరి ముద్దుకృష్ణారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ అధికారి కృష్ణ గారు ఓటర్లను కోరారు శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో అధికారి కృష్ణ గారు ఒంటిమిట్ట ఎస్సీ కాలనీ ప్రాంతంలో జనసేన, టిడిపి నాయకులతో కలిసి ఇంటింటా తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ప్రజల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల పట్ల పెరుగుతున్న మద్దతు కనిపించిందని, ఈ ఎన్నిక అభివృద్ధికి ఓటుతో మద్దతు తెలిపే అవకాశం అని ఆయన స్పష్టం చేశారు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి కొనసాగించండి ఈ సందర్భంగా అధికారి కృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి, జనసేనకు ఇచ్చే ఓటు రాష్ట్రాభివృద్ధికి ఓటు అవుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రం గత 14 నెలల్లో



అభివృద్ధి బాటలో దూసుకెళ్తోంది. ప్రజల సమస్యల పరిష్కారానికి అనేక పథకాలు అమలవుతున్నాయి. దీన్ని నిలబెట్టాలంటే టిడిపి అభ్యర్థిని గెలిపించాల్సిందే” అని పిలుపునిచ్చారు ప్రచారంలో పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎస్. గఫార్ రహీమాన్, మాజీ ఉప సర్పంచ్ బి. నాగరాజు, ఎస్సీ సెల్ సభ్యుడు ఎం. పెద్ద సుబ్బయ్య, వి. వెంకటసుబ్బయ్య, ఎం. రవిశంకర్, మాజీ ఎం.పి.టి.సి వి. నరసింహ తదితరులు పాల్గొన్నారు.ప్రచారం సందర్భంగా పార్టీ నాయకులు సైకిల్ గుర్తుపై ఓటు వేయండి అభివృద్ధి కొనసాగించండి అనే నినాదాలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. టిడిపి %-% జనసేన కూటమిగా ప్రజల మధ్యకి వెళ్లడం వలన మంచి స్పందన లభిస్తోందని కార్యకర్తలు తెలిపారు.

## మా గ్రామంలోని ఓట్లు గ్రామంలోనే ఉండాలి

### ఓట్లు తారుమారు పై గ్రామ ప్రజల నిరసన

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలం పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామంలో బూతు నెంబర్ 11 లో 632 ఓట్లు ఉన్నాయని ప్రతి ఎన్నికలకు మా గ్రామంలోని ఓట్లు మా గ్రామంలోనే వేసుకునే వాళ్ళమని, మా గ్రామంలోని పోలింగ్ బూత్ లోని ఓట్లు నల్లపురెడ్డి పల్లెకు ఎందుకు మార్చారని నల్లగొండ వారి పల్లె గ్రామ ప్రజలు శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పోలింగ్ అధికారులు గ్రామంలో పోలింగ్ స్లిప్పులను పంచేందుకు వెళ్తే వారు స్లిప్పులు తీసుకోకుండా నిరసన చేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్, జిల్లాఎస్పీ, ఆర్డీఓ, తాసిల్దార్, ఎంపీడీవో లు ఆ గ్రామానికి వెళ్లి పాత పోలింగ్ బూతులు పరిశీలించారు. ఈ సంద ర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా గ్రామంలో 632 మంది ఓట్లు ఉన్నాయని నల్లపురెడ్డి పల్లె గ్రామం



మాకు మూడు కిలోమీటర్ల పైన ఉందని మేము అక్కడికి వెళ్లి ఎందుకు ఓట్లు వేయాలని వారంటున్నారు. మా గ్రామంలోని ఓట్లు నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఎందుకు పడ్డాయని, నల్లపురెడ్డి పల్లె గ్రామంలోని ఓట్లు మా గ్రామంలో ఎందుకు పడ్డాయని వారంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ విధంగా జంబ్లింగ్ అయ్యాయని వారు ఆపుతున్నారు. మా ఓట్లు మా గ్రామ బూతు లోనే వేస్తాము తప్ప వేరే గ్రామానికి వెళ్లి ఎందుకేస్తామని గ్రామ ప్రజలు అంటున్నారు. ఇదంతా అధికారుల నిర్లక్ష్యమే అని వారు వాపోతున్నారు.

## కొత్తపల్లె గ్రామంలో జోరుగా ఎన్నికల ప్రచారం

### ఎన్నికల ప్రచారంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలో జడ్పిటిసి ఉపఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని శు క్రవారం మండల పరిధి లోని కొత్త పల్లె గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి తుమ్మలూరు హేమంత్ రెడ్డి తో కలసి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, గోరంట్ల మాధవ్, ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వంలో జగనన్న అందించినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చెప్పిన పథకాలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, కూటమి నాయకులు మాయ మాటలు నమ్మవద్దని వారికి తెలిపారు. టిడిపి నాయకులుచేస్తున్నటువంటి దౌర్జన్యాలు అరాచకాలు ప్రజలంతా గమనించాల ని, వారి దౌర్జన్యాలను తిప్పి కొట్టి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ సునీత రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

దివంగత వివేకానంద రెడ్డి 75వ జయంతిసందర్భం గా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి శుక్రవారం పట్టణంలోని భాకరాపురంలో ఆయన నివాసానికి వెళ్లి వివేకానంద రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైయస్ సౌభాగ్యమ్మ ఆరోగ్య పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ సునీత రెడ్డి, రాజశేఖర్ రెడ్డి లతో 12వ తేదీ జరగనున్న జడ్పిటిసి ఉప ఎన్నికల గురించి వారు చర్చించారు.

## వైకాపా నుండి టిడిపిలోకి 20 కుటుంబాల చేరిక



ప్రజాభూమి పులివెందుల

పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా మోట్నుతల పల్లె గ్రామంలో టిడిపి అభ్యర్థి లతా రెడ్డి మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి శుక్రవారం సుమారు 20 కుటుంబాలకు బీటెక్ రవి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీటెక్ రవి కండువా లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందన్నారు. బీటెక్ రవి సతీమణి లతారెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి , బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి , లింగారెడ్డి, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి , ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటు వేయండి లతా రెడ్డిని గెలిపించండి

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలోని యర్రబల్లె, మల్లికార్జు నపురం,గ్రామాల్లో ఎన్నికల ప్రచారం శుక్రవారం జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ,ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ ముని రెడ్డి లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఒక అవకాశం ఇస్తే గ్రామంలో ఉన్న సమస్యలన్నిటినీ నెరవేరుస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకొంటా: పార్టీ అధికారం లోనికి తేవడం నా లక్ష్యం

## వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం





మార్కాపురం పార్టీ మైనార్టీ విభాగంలోకీలకపదవి ఇచ్చి నందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై నమ్మకముంచి ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని, పార్టీలో పదవి ఇచ్చిన వై.యస్.జగన్ కు పదవి వచ్చేందుకు సహకరించిన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు కి, నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకట్ రెడ్డి ,కి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి కారుమూరి నాగేశ్వరరావు ,కి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా ,కి నాకు అభిమానించే ప్రజలకు, కార్యకర్తలకు నాయకులకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేలా తన వంతు పాత్ర పోషిస్తానని ఆయన తెలిపారు. వైసీపీ పాలనలో మైనార్టీలకు జరిగిన సంక్షేమం గురించి చేసిన పనులను విస్తృతంగా ప్రచారం చేస్తానని ఆయన వెల్లడించారు. కూటమి సర్కార్ వచ్చాక మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్రవ్యాప్తంగానున్న మైనార్టీ ప్రజలకు తెలియజేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారథ్య యాత్ర సక్సెస్

## రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి హర్షం.

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ప్రకాశం జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సారధ్యం యాత్ర ఘనవిజయంతో ముగిసింది. ఈ విజయానికి కృషి చేసిన.ప్రజలు,కార్యకర్తలు,హిందూబంధువులందరికీ బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ఉదయం జరిగిన శాఖ కార్యక్రమంలో వ్యాయామం ద్వారా ఆరోగ్య పరిరక్షణతో పాటు దేశభక్తి భావన పెంపొందుతుందని, దేశం కోసం ధర్మబద్ధంగా సేవ చేయాలనే సంకల్పం కలుగుతుందని వివరించారు. అనంతరం జరిగిన చాయ్ పే చర్చలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్ ప్రజల సాధక-బాధలను ప్రత్యక్షంగా విన్నారని, వాటి పరిష్కారం కోసం ఆయన కృషి చేస్తారనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించిన శోభాయాత్రలో ప్రజలలో జాతీయ భావం పెంపొందించడమే కాకుండా, దేశసేవలో స్ఫూర్తిని కలిగించేలా బలమైన సందేశం ఇచ్చారని ఆయన అన్నారు.చివరగా జరిగిన మేధావుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్రం మరియు రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మాధవ్ వివరిస్తూ, ప్రకాశం జిల్లాకు సంబంధించిన ప్రధాన సమస్యలపై దృష్టి సారించారని ఏలూరి తెలిపారు. ఈ విజయం బీజేపీ కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమని ఆయన ప్రశంసించారు.జిల్లాలో మాధవ యాత్ర విజయవంతం పట్ల డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం ధ్రువీకరించిన గుర్తింపు కార్డు తప్పనిసరి

## మార్కాపురం డిపో మేనేజర్ నర్సింలు వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఈ నెల ఆగస్టు 15 తారీకున స్త్రీ శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఈ పథకానికి మహిళలు ప్రభుత్వం ధ్రువీకరించిన ఆధార్ కార్డు లేదా ఓటర్ కార్డు తప్పనిసరిగా చూపిస్తూ ప్రయాణం చేయవచ్చు. మహిళలకి జీరో టికెట్ ద్వారా రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. అలాగే ఎక్కడి నుంచి ఎక్కడిదాకా వెళుతున్నారు తోపాటు ఎంత దూరం ఎంత డబ్బు ఆదా అవుతుంది అనేది కూడా టికెట్ వెనకాల చూపించ బడుతుంది. అలాగే మార్కాపురం నుంచి ఆర్డినరీ బస్సులు 54 మరియు ఎక్స్ప్రెస్ లు 27 బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో టాయిలెట్స్ మంచినీరు ఫ్యాన్లు టేబుల్స్ ఇప్పుడు ఉన్న వాటికంటే కూడా పెంచ బోతున్నామని మార్కాపురం ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ నరసింహులు తెలిపారు.

# పద్మావతి అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి...

## తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

ప్రజాభూమి, తిరుచానూరు



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత మహోత్సవం శాస్త్రోక్తకంగా జరిగింది. ముందుగా అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా ఆస్థానమండపానికి తీసుకువచ్చి పళ్ళు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన పందిరిలో అమ్మవారిని కొలువు తీర్చారు. వజ్రాభరణాలు, పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళ పుష్పాలతో శోభయమానంగా అలంకరించారు. అనంతరం వేద పండితులు వరలక్ష్మి వ్రత మహోత్సవాన్ని ప్రారంభించారు. టిటిడి ఉన్నతాధికారులు ఇతర బోర్డు సభ్యులతో కలిసి తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా వ్రత పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పద్మావతి అమ్మవారి కృపా కటాక్షాలతో సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు.

# ఘనంగా వైఎస్ వివేకానంద రెడ్డి 75వ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన వైయస్ సునీత రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డు సమీపంలో ఉన్న వైయస్సార్ బరియల్ గ్రౌండ్ లో వైయస్ వివేకానంద రెడ్డి సమాధికి శుక్రవారం వైయస్ సునీత రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యుల తో కలసి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ వివేకానంద రెడ్డి లేని లోటు పులివెందులలో కనిపిస్తుందన్నారు.

# ఘనంగా శ్రీ వరలక్ష్మి దేవి వ్రత పూజలు పాల్గొన్న శ్రీ రమ్యానంద భారతి స్వామిని

ప్రజా భూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం రాయలచెరువు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి స్వగృహమునందు శ్రీ వరలక్ష్మి దేవి వ్రతం పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠాధిస్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని వారు పాల్గొని శ్రీ వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా శ్రీ వరలక్ష్మీ వ్రతముకు విచ్చేసిన మాతాజీ కి పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీమతి మేకల మాధవి తిరుమలరెడ్డి దంపతులు. మాతాజీ వారికి పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మాతాజీ వారు శ్రీ వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులను ఆశీర్వదించారు. అనంతరం భక్తులకు మాతాజీ వారు తీర్థప్రసాదాలు అందజేశారు. మేకల మాధవి దంపతులు శ్రీ వరలక్ష్మి దేవి వ్రతం భక్తి శ్రద్ధలతో చేశారు. పూజలో పాల్గొన్న మహిళలకు పసుపు కుంకుమ గాజులు బొందారం జాకెట్ వాయనాలు ఇచ్చారు. పూజలో పాల్గొన్న మహిళలకు భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వివేకానంద రెడ్డి కేసులో న్యాయం జరుగుతుందని నమ్మకం ఉంది

## వివేకానంద రెడ్డి చేసిన సేవలు ఒక్కరైనా మాట్లాడుతున్నారా - తప్పు చేసిన వారికి తప్పక శిక్ష పడుతుంది

## హత్య రాజకీయాలు ఉండకూడదు వైయస్ సునీత రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



నా తండ్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో న్యాయం జరుగుతుందని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పకుండా పడుతుందని, వివేకానంద రెడ్డి చేసిన సేవలు గురించి ఒక్కరైనా మాట్లాడుతున్నారా అని వైయస్ సునీత రెడ్డి అన్నారు.శుక్రవారం వివేకానంద రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వివేకానంద రెడ్డి ని హత్య చేసిన నిందితులు జైలుకు వెళ్తేనే న్యాయం జరుగుతుందని, ధర్మం అనేది నిలుస్తుందని, వారు మనకు ఎంత దగ్గర వారైనా సరే శిక్ష పడాల్సిందే అన్నారు.పోలీసులకు స్వేచ్ఛని స్తే వారి విధులు వారు నిర్వహిస్తారు అన్నారు. ఆరోజు మా తండ్రి వివేకానంద రెడ్డి ని హత్య చేస్తే అవినాష్ రెడ్డి దగ్గర ఉండి రక్తం శుభ్రంచేయించాడ న్నారు.మరి ఆరోజు పోలీసులను బెదిరించారా లేక తొత్తులుగా వాడుకున్నారా అని ఆమె ప్రశ్నించింది. నిన్న జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా అవినాష్ రెడ్డి డిఎస్పీని మీరు టిడిపికి తొత్తులని మాట్లాడారు అనడం విడ్డూరంగా ఉందన్నారు.మరి ఆరోజు పోలీసులు మీకు తొత్తులా , లేక మీరు బెదిరించారా అని ప్రశ్నించింది. వివేకానంద రెడ్డి మృతదేహాన్ని ఊరిలో ఊరేగింపుగా తీసుకెళ్తామంటే మా అన్న ప్రజలు ఎవరు ఉండరు ఖననం చేసే ప్రాంతానికి తీసుకెళ్ళమన్నారు అని ఆమె అన్నారు. మరి రెండు రోజుల క్రితం వైఎస్ఆర్సిపి వారిపై దాడి జరిగిందని పులివెందులలో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. వివేకానంద రెడ్డిని చంపితే ర్యాలీలు నిరసనలు ఎందుకు చేయలేదని ఆమె ప్రశ్నించా రు.అవినాష్ రెడ్డి మా వీధిలో చిన్నపిల్లాడుల తిరిగేవాడు,అలాంటి అవినాష్ రెడ్డి మా తండ్రిని ఇలా చేశారంటే ఎంతటి దారుణమైన పరిస్థితి అని ఆమె అన్నారు.వైయస్సార్సీపి ప్రభుత్వం వచ్చాక అనుమానితులను రిలీజ్ చేశారు అన్నారు. వివేకానంద రెడ్డి ని హత్య చేశాక అవినాష్ ఒక లేఖ తీసుకొచ్చి ఆదినారాయణ రెడ్డి , బీటెక్ రవి , సతీష్ రెడ్డిలు హత్య చేశారని సంతకం పెట్టమన్నారని అవినాష్ అలా వ్యవహరిస్తాడని తాను కలలో కూడా అనుకోలేదు అని ఆమె అన్నారు. వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీలో వైయస్ వివేకానంద రెడ్డి చేసిన సేవలు గురించి ఒక్కరైనా మాట్లాడుతున్నారా అని ఆమె ప్రశ్నించింది.ఇంకా విచారణ పూర్తి కాలేదని తాను కోర్టులో పిటిషన్ వేశ అని ఆమె తెలిపారు.

# వైభవంగా వరలక్ష్మీ వ్రత పూజలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్







హిందూపురం పట్టణ, ప్రాంతాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలు వైభవంగా జరిగాయి. ముఖ్యంగా అమ్మవారి దేవాలయాల్లో వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. పట్టణంలోని గాయత్రీ దేవాలయం, అష్టలక్ష్మి దేవాలయం, కన్యకా పరమేశ్వరి, రేణుక యల్లమ్మ దేవాలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా మహిళలు ఇళ్ల లో వరలక్ష్మీ వ్రత పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుండి మహిళలు ఇళ్లలో అమ్మవార్ల మంటపాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# బీహార్ రాష్ట్రంలో రద్దు చేసిన ఓటర్ల లిస్టును సుప్రీంకోర్టుకు అందజేయాలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ డిమాండ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




బీహార్ రాష్ట్రంలో రద్దు చేసిన ఓటర్ల లిస్టును సుప్రీంకోర్టుకు అందజేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారుబీహార్ లో జరిగిన ఓటర్ల రద్దును నిరసిస్తూ ధర్మవరం అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం కామ్రేడ్ రాంభూపాల్ మాట్లాడుతూ, బీహార్ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల సందర్భంగా దాదాపుగా 80 లక్షల మంది ఓట్లను గల్లంత చేయడం జరిగినదని, గల్లంతైన ఓటర్స్ లో ఎక్కువమంది బడుగు,బలహీన వర్గ ప్రజలు,బిసి వర్గ ప్రజలు, మైనార్టీలు, వలసలు వెళ్లిన ప్రజలు ఉన్నారని తెలిపారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు నమోదు అయితాయమని అనుమానంతో అర్హులైన ఓటర్లను అందర్నీ ఓటర్ల లిస్టులో నుంచి తొలగించడం జరిగినదని తెలిపారు. తొలగించిన ఓటర్ల సంబంధించిన వివరాలను సుప్రీంకోర్టు కు అందించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ అది, కాంగ్రెస్ స్పందించకుండా సమయం సరిపోదని తెలపడమే కాక, పూర్తిగా అధికార పార్టీ హస్తము ఉన్నదని వారు ఆరోపించారు. ఇటువంటి విధానాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మానుకోవాలని ప్రభుత్వాన్నిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పెద్దన్న, వెంకటేష్, శ్రీనివాసులు, దిల్షాద్, లక్ష్మీనారాయణ, మారుతి,జేవీ రమణ, ఆదినారాయణ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలను నివారించడమే మా లక్ష్యం

## రూరల్ ఎస్సై శ్రీనివాసులు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



రోడ్డు ప్రమాదాలను నివారించడమే మా పోలీసుల యొక్క లక్ష్యము అని ధర్మవరం రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశమైన కుణుతురు గ్రామ సమీపములో మామిళ్ళపల్లి కి వెళ్లే రోడ్డు నందు వంకపై గల బ్రిడ్జికి ఒకవైపు ఎల్లో బ్లింక్ లైట్,మరోవైపు రోడ్డు సేఫ్టీ కాషన్ బోర్డ్ ను వారు ఏర్పాటు చేశారు. దీనివల్ల వాహనదారులకు ముందుగానే ఈ సూచిక బోర్డులు కనిపించడం వల్ల ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త వహించే అవకాశం ఉందని వారు తెలిపారు. వాహనదారులందరూ కూడా అతివేగంతో వెళ్లకుండా, నెమ్మదిగా వాహనాలను నడిపినప్పుడే సుఖవంతమైన ప్రయాణముతో పాటు,సుఖంగా ఇంటికి చేరుకుంటారని తెలిపారు. వాహనాలను డ్రైవ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడరాదని, మద్యం తాగి డ్రైవ్ చేయరాదని వారు తెలిపారు.ఇలా సెల్ ఫోన్ తో మాట్లాడుతూ మద్యం తాగి డ్రైవ్ చేస్తే ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణాలు కూడా పోయే అవకాశం ఉందని వారు తెలిపారు.కాబట్టి వాహనదారులందరూ కూడా రోడ్డు నియమ నిబంధనలు పాటించినప్పుడే ఎటువంటి ప్రమాదాలకు తావు లేదు అని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తే, ఎంతోమందికి స్ఫూర్తి దాతలు అవుతారు

## శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



సమాజంలో ప్రతి వ్యక్తి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తే ఎంతోమందికి స్ఫూర్తి దాతలు అవుతారని, ఇందువల్ల మానవతా విలువలు పెరుగుతాయని శ్రీ సత్య సాయి సేవా సమితి (గాంధీనగర్) కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 380 మంది రోగులకు సహాయకులకు భోజనపు ప్యాకెట్లను,వాటర్ ప్యాకెట్స్ లను ఆసుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతులు మీదుగా అందజేశారు. అనంతరం నామా ప్రసాద్ మాట్లాడుతూ,నేటి ఈ సేవా కార్యక్రమానికి పట్టణంలోని అరిగెల పోతన్న హాస్పిటల్ అధినేత డాక్టర్ గణేష్ వారి సహాయ సహకారాలతో నిర్వహించడం జరిగిందని తెలిపారు.తదుపరి వారికి సత్య సాయి సేవ సమితి తరపున కృతజ్ఞతలను తెలియజేశారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఆసక్తి కలవారు సెల్ నెంబర్ 9966047044 గాని 903044065కు గాని సంప్రదించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ,శ్రీ సత్య సాయి సేవ సమితి వారు చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు వరంగా మారాయని తెలిపారు.దాతల సహాయ సహకారంతో ఇటువంటి కార్యక్రమం నిర్వహణ ఎంతో సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. అనంతరం ఆసుపత్రి తరపున సత్యసాయి సేవా సమితి వారికి సూపర్డెంట్ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# వైయస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కి 41ఏ నోటీసులు జారీ

ప్రజాభూమి, పులివెందుల

వివేక హత్య కేసులో నిందితులుగా ఉన్న వైయస్ భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి లకు పులివెందుల పోలీసులుహైదరాబాద్ కు వెళ్లి ఇద్దరికీ నోటీసులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగాఇటీవల పులివెందుల టిడిపి నాయకుడు విశ్వనాథరెడ్డిని ఫోన్లో బెదిరించారని కేసు పెట్టడంతో,విశ్వనాథ్ రెడ్డి ని బెదిరించిన కేసులో భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి ,ఎంపీ అవినాష్ రెడ్డి పిఏ రాఘవరెడ్డి గంగాధర్ రెడ్డి పై కేసు నమోదు చేశారు.ఫోన్లో బెదిరించిన అంశంపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్న పోలీసులు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677